సాక్షి 24|7
పెద్దపల్లి
శుక్రవారం 5-1-2018

హమ్ భారత్‌కి సంతాన్‌పై



- వివరాలు 6లో▸

‘వజ్ర’ కలెక్షన్లలో జీరో



- ఖాళీ సీట్లతోనే పరుగులు
- కాలనీ నుంచి రాజధానిలోని కాలనీలకు

పెద్దపల్లి: పట్టణాలు, నగరాల్లోని ప్రయాణికులను తిరిగి కాలనీలలోని తమ గమ్య స్థానాలకు చేర్చేందుకు ఆర్టీసీ ఏర్పాటు చేసిన వజ్ర బస్సులు అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. రాష్ట్రంలో ఆరు నెలల క్రితం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 60 బస్సులను వివిధ డిపోల ద్వారా నడిపిస్తుండగా, గోదావరిఖని, కరీంనగర్‌ల నుంచి 6 చొప్పున బస్సులను తిప్పుతున్నారు. 21 మంది ప్రయాణికులతో వెళ్లాల్సిన బస్సులు ఐదారుగురితో వెళ్తున్నాయి. శని, సోమవారాల్లో మాత్రమే బస్సులు నిండుతున్నట్లు ఆర్టీసీ అధికారులే ఒప్పుకుంటున్నారు. జిల్లా కేంద్రాల్లోని కాలనీల్లో నివసించే వారు బస్టాండ్‌లకు ట్యాక్సీలో వెళ్లి అక్కడి నుంచి హైదరాబాద్ బస్సు ఎక్కుతున్నారు. అలాంటి వారు నేరుగా తమ కాలనీ నుంచి హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, మియాపూర్, దిల్‌షుఖ్‌నగర్ ఇలా వివిధ కాలనీలకు వెళ్లేందుకు వీలుగా వజ్ర బస్సులను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. తొలుత ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా ప్రయాణికులను చేరవేసిన వజ్ర బస్సు 20శాతం కూడా ఆదాయాన్ని సమకూర్చుకోక - మిగతా 2లో▸



కాల్వలో ఎస్సారెస్పీ నీరు

కాలువన్నా తడవలేదు!

- సరిపడని ఎస్సారెస్పీ నీళ్లు
- ఎగువన నీటి చౌర్యమే కారణం
- పట్టని అధికారులు
- ప్రజాప్రతినిధుల ఆగ్రహం
- ఆందోళనలో రైతాంగం

కాలువ నీటిపై ఆధారపడి నారుపోసి ఎదురుచూస్తున్న జిల్లా రైతాంగానికి నిరాశే మిగులుతోంది. ఎస్సారెస్పీ నుంచి నీళ్లు వదిలినా.. రైతులకు సరిపడా రాకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లాపై ఎందుకు వివక్ష చూపుతున్నారంటూ ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా, అధికారుల్లో మార్పు కనిపించడం లేదు. ఫలితంగా జిల్లాకు వచ్చిన నీళ్లతో కాలువలు కూడా తడవకపాయేనని రైతులు ఆవేదన చెందుతున్నారు. -సాక్షి, పెద్దపల్లి

- వివరాలు 2లో▸

అసలేం జరుగుతోంది?



మాట్లాడుతున్న డీసీసీ చీఫ్ మృత్యుంజయం, వేదికపై మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు నేరెళ్ల శారద తదితరులు

- కీలకంగా మారిన ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేతల భేటీ
- ఇన్‌చార్జీలుగా నర్సింహారెడ్డి, బొమ్మ మహేష్, గంగాధర్
- మాజీ మంత్రులు జీవన్‌రెడ్డి, శ్రీధర్, పొన్నం, ఆరెపల్లి, కేకే, కటకం హాజరు
- మండల కమిటీల్లో జాప్యంపై చర్చించిన ఇన్‌చార్జీలు

సాక్షిప్రతినిధి, కరీంనగర్:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విధానాలపై ఉద్యమాలు చేస్తున్నా.. కాంగ్రెస్ పార్టీలో గ్రూపుల పోరు చల్లారడం లేదు. వలసలతో తెలుగుదేశం పార్టీ జిల్లాలో పూర్తిగా కుదేలైపోగా - మిగతా 2లో▸

జిల్లాకు సీబీనాట్ కేంద్రం!

- రూ.40 లక్షలతో అధునాతన యంత్రం
- ‘ఖని’ ఆస్పత్రిలో ఏర్పాటుకు చర్యలు
- జిల్లాలో పెరుగుతున్న టీబీ బాధితులు
- ఆస్పత్రిని సందర్శించిన వైద్యాధికారులు



కోల్‌సిటీ (రామగుండం):

‘‘మీకు రెండు వారాలకు పైగా దగ్గు ఉందా? వెంటనే తెమడ పరీక్ష చేయించుకోండి. టీబీ అయితే క్రమం తప్పకుండా మందులు వాడండి. టీబీ ఓడిపోతుంది.. దేశం గెలుస్తుంది.’’ అంటూ ప్రముఖ సినీ హీరో అమితాబచ్చన్ ప్రసార మాధ్యమాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆ ప్రకటన అందరిని ఆలోచింజేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీబీ(క్షయ) వ్యాధి నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయి. ఇందులో భాగంగా కొత్తగా ఏర్పడిన పెద్దపల్లి జిల్లాకు టీబీ నిర్ధారణ చేసే అధునాతన ‘కార్ట్రిడ్జ్ బేస్డ్ న్యుక్లిక్ ఆసిడ్ ఆప్లిఫికేషన్ టెస్ట్ (సీబీనాట్) యంత్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. గురువారం డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్, డెప్యూటీ డీఎంహెచ్‌వోలు నాగరాజు, యశోద, కృపాబాయి, నాగభూషనం - మిగతా 2లో▸

కాలువన్నా తడవలేదు!

సాక్షి, పెద్దపల్లి: రైతాంగానికి సాగునీరందించేందుకు ఎస్సారెస్పీ నీటిని విడుదల చేశారు. గత నెల 25 వ తేదీన ఎస్సారెస్పీ నుంచి నీళ్లు విడుదల కాగా, 27వ తేదీన చొప్పదండి వద్ద పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి జిల్లాకు నీటిని వదిలారు. జిల్లాలో ప్రధానంగా డీ–86, డీ–83 కాలువలే వ్యవసాయానికి సాగునీళ్లందిస్తాయి. డీ.–86 కింద 80 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా, డీ–83 కింద 70 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. కాని గత సంవత్సరం మొత్తానికే కాలువ నీళ్లు రాకపోవడం, ఈ సారి కాస్త తక్కువగా వస్తుండడంతో ముందే అధికారులు అప్రమత్తం చేశారు. 80 వేల ఎకరాలకు మాత్రమే ఈ సారి ఎస్సారెస్పీ నుంచి నీటిని విడుదల చేస్తారని చెప్పారు. ఆ లెక్కన రెండు వేల క్యూసెక్కుల నీటిని వదలాల్సి ఉంది. కాని ఇటీవల విడుదల చేసిన నీళ్లు కేవలం 900 నుంచి 1000 క్యూసెక్కులే కావడంతో, సాగుకు ఏమాత్రం సరిపోలేదు. పైగా కాలువలు ఆధునీకరణకు నోచుకోకపోవడంతో, చివరికి ఉన్న కాలువలు నీటితో కూడా పూర్తిగా తడవలేకపోయాయి.

రైతుల ఆందోళన

కాలువ నీళ్లపై ఆధారపడి వరినారు పోసిన రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది. గత సంవత్సరం కాలువ నీళ్లు రాకపోగా, భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టడంతో వేల ఎకరాల భూములు బీడుపడిపోయాయి. రబీసీజన్‌లో కాలువ నీళ్లు వస్తాయని చెప్పడంతో రైతులు సాగుకు సిద్ధమయ్యారు. నారు పోసుకొన్నారు. కాని నాటు పెట్టే సమయానికి నీళ్లు రాకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఓ వైపు పోసిన నారు ఎండిపోతుండడం, మరో వైపు నీళ్లు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

అధికారులపై ఆగ్రహం

జిల్లాకు రావాల్సిన ఎస్సారెస్పీ నీళ్లు రాకుండా పోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రజాప్రతినిధులు, రైతులు అధికారుల తీరును తప్పు పడుతున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి రెండు రోజుల క్రితం ఎస్సారెస్పీ సీఈపై ఆగ్రహం వ్యక్తం చేయడం తెలిసిందే. పెద్దపల్లి జిల్లాపై వివక్ష చూపుతున్నారని, ఇది సరికాదంటూ వాగ్వాదానికి దిగారు. దిగువన ఉన్న జిల్లాకు సరిపడా నీళ్లు రాకపోవడానికి ఎగువన జరుగుతున్న నీటి చౌర్యమే కారణమనే వాదన వినిపిస్తోంది. ఎస్సారెస్పీ ప్రధాన కాలువ వెంట వందలాది విద్యుత్ మోటార్లతో నీళ్లు లాగేస్తుండడంతోనే, దిగువ వరకు నీళ్లు రావడం లేదని ఈ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. ఇందుకు అధికారుల వైఫల్యమే కారణమని రైతులు మండిపడుతున్నారు. నీటిచౌర్యాన్ని అరికట్టి, సరిపడా నీటిని విడుదల చేస్తేనే నారు దక్కుతుందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ల్యాబ్ టెక్నిషియన్ కార్యవర్గం


ల్యాబ్ టెక్నిషియన్ అసోసియేషన్ సభ్యులు

పెద్దపల్లిటౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ల్యాబ్ టెక్నిషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వి. శ్రీనివాస్ నియమితులయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా వి.కృష్ణకుమార్, కోశాధికారిగా జుల్ఫెఖార్, ఉపాధ్యాక్షుడిగా ఎస్.సుజాత నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నిషియన్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

అసలేం జరుగుతోంది?

▶మొదటిపేజీ తరువాయి

టీఆర్ఎస్‌తోపాటు కాంగ్రెస్‌లోకి వలసలు సాగాయి. అయితే.. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన టీపీసీసీ, గురువారం కరీంనగర్‌లో జరిగిన ఉమ్మడి జిల్లాల డీసీసీలోనూ పరిశీలకులు గ్రూపుల పోరును ప్రస్తావించడం చర్చనీయాంశంగా మారింది. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం అధ్యక్షతన ఆ పార్టీ నేతల సమావేశం జరిగింది. రాష్ట్ర నాయకులు, జిల్లా పరిశీలకులుగా పి.నర్సింహారెడ్డి, బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్, గడుగు గంగాధర్ హాజరయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీ సీనియర్ నేతలు కొందరి మధ్య సమన్వయం లేకపోవడంపై ఇన్‌చార్జీలు తమ సందేశాల్లో ప్రస్తావించినట్లు సమాచారం. పూర్వ కరీంనగర్ జిల్లాలోని 57 మండలాలకు గాను చాలా మండలాల్లో కమిటీలు లేకపోగా, డీసీసీ కీలక భేటీకి కేవలం ఎనిమిది మంది మండల అధ్యక్షులు హాజరు కావడంపై ఇన్‌చార్జీలు ప్రస్తావించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. జిల్లాకు చెందిన పలువురు నేతలు మాట్లాడిన పిదప.. ఎవరి మధ్యైనా విభేదాలు ఉన్నా పార్టీ శ్రేయస్సు దృష్ట్యా పూర్తిగా వీడాలని వారు సూచించినట్లు సమాచారం. గ్రూపులకు తెర వేయడం, ఏవైనా అభిప్రాయభేదాలుంటే తొలగించేందుకు పలువురితో విడివిడిగా మాట్లాడినట్లు తెలిసింది. మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌తో సమావేశానికి ముందు, తర్వాత ఇన్‌చార్జీలు వేర్వేరుగా మాట్లాడినట్లు సమాచారం.

ప్రజా సమస్యలపై సమరం.. ఉమ్మడి జిల్లాలో విస్తృత కార్యక్రమాలు..

టీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై క్షేత్రస్థాయిలో ప్రజలను జాగృతం చేసి టీఆర్ఎస్ పార్టీపై సమరానికే కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (ఇందిరాభవన్)లో జరిగిన జిల్లా పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా ఇన్‌చార్జీలు నర్సింహారెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్, గడుగు గంగాధర్‌తోపాటు శాసనసభ్యులు టి.జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి డి.శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, కటకం మృత్యుంజయం తదితరులు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని.. అలాగే ఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన తరువాత సాగునీటి ప్రాజెక్టుల అశాస్త్రీయ నిర్మాణాలు, ముంపు బాధితుల సమస్యలను ప్రధాన ఎజెండాగా చేసుకొని పోరాటం ఉధృతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. యథేచ్ఛగా సాగుతున్న ఇసుక మాఫియా, సహజ వనరుల దోపిడీపై దృష్టిసారించాలని, నేదునూర్ పవర్ ప్లాంట్, ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ, రుక్మాపూర్ లెదర్‌పార్క్ సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ఆయా ప్రాంతాల్లో ప్రజలను ఆందోళనపథం వైపు తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. వేములవాడ, ధర్మపురి, కొండగట్టు, కాళేశ్వరం మొదలగు ప్రధాన దేవాలయాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, సిరిసిల్ల టెక్స్‌టైల్స్ పరిశ్రమపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ విషయంపై పోరాటం ఉధృతం చేయాలని తీర్మానించారు.

బూత్ కమిటీలు, సోషల్ మీడియా కమిటీల ఏర్పాటు..

కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఏజెంట్లను నియమించి సోషల్ మీడియా కమిటీ నిర్మాణం, గ్రామ కమిటీల నియామకం ఇతర సంస్థాగత వ్యవహారాలపై దృష్టిసారించేలా కార్యకర్తలను సన్నద్ధం చేయాలని పార్టీ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జీలు నర్సింహారెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్, గడుగు గంగాధర్, సీఎల్పీ ఉపనేత టి.జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి డి.శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద, సుద్దాల దేవయ్య, అల్గీరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, బొమ్మ వెంకటేశ్వర్లు, డి.శంకర్, రేగులపాటి రమ్యారావు, చల్మెడ లక్ష్మీనర్సింహారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్యాట రమేశ్, తుమ్మేటి సమ్మిరెడ్డి, బడికెల రాజలింగం, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, సీహెచ్ విజయరమణారావు, కర్ర రాజశేఖర్, వీరబత్తిని శోభారాణితోపాటు వివిధ మండల, పట్టణ, నగర, నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జిల్లాకు సీబీనాట్ కేంద్రం!

▶మొదటిపేజీ తరువాయి

పాపయ్య తదితరులు గోదావరిఖని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిని సందర్శించారు. ప్రత్యేక టీబీ నిర్ధారణ కేంద్రం ఏర్పాటుకు అనుకూలమైన గదులు పరిశీలించారు. వారంరోజుల్లో సీబీనాట్ అనే అధునాతన యంత్రాన్ని ఆస్పత్రిలో ఇన్‌స్టాల్ చేయనున్నట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. జిల్లాలో టీబీ పేషెంట్లు పెరుగుతున్నారని, సీబీనాట్ టెస్ట్ ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి వీలవుతుందని వెల్లడించారు.

పెద్దపల్లి, జగిత్యాలలో ఏర్పాటు...

దేశంలో టీబీ వ్యాధిగ్రస్తుల సంఖ్యను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. 2016లో తెలంగాణ రాష్ట్రంలోని 11 పాత జిల్లాల్లో సీబీనాట్ యంత్రాలు ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పడిన 31 జిల్లాల్లో కూడా కేంద్రం జిల్లాకో సీబీనాట్ యంత్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాతోపాటు జగిత్యాల జిల్లాలో సీబీనాట్ యంత్రాలు ఏర్పాటు చేయబోతున్నారు. కరీంనగర్ సివిల్ ఆస్పత్రిలో ఇప్పటికే సీబీనాట్ ఏర్పాటు చేశారు.

రెండు గంటల్లోనే నివేదిక..

టీబీ వ్యాధిగ్రస్తులు మందులు వాడుతున్నప్పటికీ వ్యాధినయం కానివారికి ఎండీఆర్‌తో పాటు ఎల్‌పీఏ కల్చర్ పరీక్షలను నిర్వహిస్తారు. ఎండీఆర్ పరీక్షకు రెండు నెలలు, ఎల్‌పీఏ పరీక్షకు ఏడు నుంచి పది రోజులు నిర్ధారణ పరీక్షల నివేదికలు రావడానికి సమయం పడుతోంది. సీబీనాట్ యంత్రం ద్వారా ఈ రెండు పరీక్షలు కేవలం రెండు గంటల్లోనే నిర్ధారణ నివేదిలు పొందవచ్చు. అయితే రాష్ట్రంలో ఈ పరీక్షలను ఇప్పటి వరకు కేవలం హైదరాబాద్‌లోనే నిర్వహిస్తున్నారు. తక్కువ సమయం, ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణను ఈ యంత్రం ద్వారా పొందవచ్చు.

సీబీనాట్ ఖరీదు రూ.40 లక్షలపైచిలుకే...

సీబీనాట్ యంత్రానికి సుమారు రూ.40 లక్షల పైచిలుకు వరకు ఉంటుందని వైద్యాధికారులు వెల్లడిస్తున్నారు. నలుగురు పేషెంట్ల నుంచి సేకరించిన నమూనాలు, ఒకేసారి ఈ యంత్రం ద్వారా రెండు గంటల్లో పరీక్షించి ఫలితాలు తెలుసుకునే అవకాశం ఉంది. తక్కువ సమయంలో ఎక్కువ మంది పేషెంట్ల ఆరోగ్య పరిస్థితి వివరాలు పొందవచ్చు.

ప్రైవేట్ వైద్యులకు పారితోషికం..

టీబీ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించే ప్రైవేట్ వైద్యులకూ కేంద్ర ప్రభుత్వం పారితోషికాన్ని అందించడానికి గైలైన్స్‌ను జారీచేసింది. గత ఏడాది డిసెంబర్‌లో ఈ గైడ్‌లైన్స్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. టీబీ వ్యాధితో బాధపడుతున్న పేషెంట్ల వివరాలు ప్రభుత్వ ఆస్పత్రికి తెలియజేస్తే, ఒక్కో పేషెంట్ తరుపున రూ.100 చెల్లిస్తారు. అలాగే బాధితునికి చికిత్స అందించి వ్యాధిని పూర్తిగా నయం చేస్తే రూ.500 చెల్లిస్తారని అధికారులు వివరించారు.

‘వజ్ర’ కలెక్షన్లలో జీరో

▶మొదటిపేజీ తరువాయి

పోవడంతో స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకొని బస్టాండ్‌లలో బస్సులను నిలపాలని ఆదేశించారు.

బస్‌స్టాండ్‌లలో నిలిపినా..

నిర్దేశిత బస్టాండ్‌లను ఎంపిక చేసి, బస్సులను పంపిస్తున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ప్రధాన డిపోలైన గోదావరిఖని, కరీంనగర్, జగిత్యాల డిపోలకు ఆరు చొప్పున ఈ బస్సులను కేటాయించారు. అలాగే హైదరాబాద్ నుంచి కూడా అదే సంఖ్యలో ఆ డిపోలకు బస్సులు వెళ్తున్నాయి. అయితే గోదావరిఖనికి చెందిన వజ్ర బస్సులు కరీంనగర్‌కు వెళ్లకుండా సింగిల్ స్టాప్‌తో హైదరాబాద్‌కు చేరుకుంటున్నాయి. ఇటీవల ఒక స్టాప్‌ను మాత్రం అదనంగా ఇచ్చారు. అది కూడా బస్టాండ్‌కు అవకాశం ఇవ్వకపోవడంతో బస్సుల్లో ఎక్కే ప్రయాణికులు వజ్ర బస్సును వినియోగించుకోవడం లేదు. ఇదే పద్ధతిలో బస్సును నడిపించడం ద్వారా ఆశించిన రీతిలో ఆదాయం రావడం లేదని ఆర్టీసీ అధికారులే అంగీకరిస్తున్నారు. గత నెల వరకు 20శాతం మాత్రమే ఆదాయం లభించిందని, ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో ప్రస్తుతం 34శాతానికి ఆదాయం పెరిగిందంటున్నారు. 45 శాతం ఆదాయాన్ని టికెట్ల ద్వారా సాధించుకున్నట్లయితే భారీ నష్టాల నుంచి బయటపడవచ్చని భావిస్తున్నారు. ప్రజల్లో వజ్ర బస్సు పట్ల అవగాహన పెరగక పోవడం వల్ల బస్సును వినియోగించుకోలేక పోతున్నారు. ఇతర ఎక్స్‌ప్రెస్ బస్సులకు, వజ్ర బస్సులకు రూ. 110 వరకు ఛార్జీలో తేడా ఉంటుంది. ఉదాహరణకు గోదావరిఖని నుంచి రూ. 300 హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ ఛార్జీలు వసూలు చేస్తుండగా, వజ్ర బస్సులో ప్రయాణికుల నుంచి రూ. 425 వసూలు చేస్తున్నారు. ఏసీ సౌకర్యం కలిగిన వజ్ర బస్సులో ప్రయాణంతో ఇది ఏమాత్రం పెద్ద భారం కాకపోయినప్పటికి ప్రజల్లో అవగాహన లేక పోవడమే కారణమంటున్నారు.

బస్సులోనే టికెట్ ఇచ్చే అవకాశం: సోమారపు

ప్రధానమైన జిల్లా కేంద్రాలు, పెద్ద పట్టణాల్లో వజ్ర బస్సును నిలపాలన్న డిమాండ్‌ను పరిశీలిస్తున్నాం. ఆన్‌లైన్‌తోపాటు బస్సులోనే డ్రైవర్‌నుంచి టికెట్ తీసుకునే అవకాశం కల్పించాం. నెల రోజులకు ఇప్పటికి ఆదాయంలో తేడా వచ్చింది. తక్కువ స్టేజీలు ఆపడంతోపాటు ప్రయాణికులను హైదరాబాద్‌లోని ప్రధాన కాలనీలకు చేర్చేందుకు వీలుగా ఈ బస్సులను ఏర్పాటు చేశాం. కాలేజీల్లో చదివే పిల్లల వద్దకు తల్లిదండ్రులు వెళ్లేందుకు ఈ బస్సులు ఎంతో ఉపయోగపడతాయి.

మరో వివాదంలో మాజీ ఏఎస్పై మోహన్‌రెడ్డి

- జైల్లో సెటిల్‌మెంట్ ఘటన మరవకముందే మరో కేసు
- గట్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఏసీబీ
- మోహన్‌రెడ్డి, అతడి భార్య సహా ఏడుగురిపై కేసు
- 56కు చేరిన మోహన్‌రెడ్డిపై నమోదైన కేసుల సంఖ్య


బాధితుడు గట్టయ్య

సాక్షిప్రతినిధి, కరీంనగర్/కరీంనగర్‌క్రైం: తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మాజీ ఏఎస్పై బొబ్బల మోహన్‌రెడ్డిపై తాజాగా గురువారం అవినీతి నిరోధక శాఖ మరో కేసు నమోదు చేసింది. కరీంనగర్ జిల్లా కారాగారంలో నిబంధనలకు విరుద్ధంగా ములాఖత్‌లు నిర్వహించారన్న ఆరోపణలపై జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌ను బదిలీ చేసిన ప్రభుత్వం, మోహన్‌రెడ్డి, ఆయన బావ మరిదిని వరంగల్ సెంట్రల్ జైలుకు తరలించింది. వరంగల్ సెంట్రల్ జైలు నుంచి మోహన్‌రెడ్డిని ఏసీబీ కోర్టులో హాజరు పరచే నిమిత్తం ఈనెల 2న టీఎస్09-పీఏ1339 నంబర్ గల ఏసీ టాటాసుమో మఫ్టీలో ఉన్న పోలీసు కానిస్టేబుల్‌తో తీసుకురావడం కూడా వివాదాస్పదమైంది. ఈ వ్యవహారం మరుగున పడకముందే కరీంనగర్‌కు చెందిన పోతర్ల గట్టయ్య అనే బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అడిషనల్ ఎస్పీ టి.సుదర్శన్‌గౌడ్ గురువారం ఐపీసీ 13(1) (డి) ఆర్/డబ్ల్యూ13/2, 120(బీ) ఆర్/డబ్ల్యూ 34 సెక్షన్ల కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఆయనపై 50 పైగా కేసులు నమోదు కాగా, సగం కేసులు చార్జీషీట్లు దాఖలైన సమయంలో కొత్తగా వివాదాల్లో ఇరుక్కోవడం, కేసులు నమోదు కావడం చర్చనీయాంశం అవుతోంది.

'తల్లి అంత్యక్రియలకు హాజరు కానివ్వ లేదు'.. ఫిర్యాదులో గట్టయ్య.. స్పందించిన అవినీతి నిరోధక శాఖ..

ఓ వ్యక్తికి ఏదైనా కేసుల్లో శిక్ష ఖరారైనా.. విచారణ ఖైదీగా ఉన్నా కుటుంబసభ్యులు చనిపోతే అప్పీల్‌కు వెళ్తే ఫెరోల్‌పై ఆ కార్యక్రమాలకు హాజరయ్యే అవకాశం న్యాయస్థానాలు కల్పించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. కానీ.. మాజీ ఏఎస్పై మోహన్‌రెడ్డి అందుకు అతీతంగా వ్యవహరించి డబ్బులు కట్టే వరకు తన తల్లి అంత్యక్రియలకు హాజరు కానివ్వలేదని కరీంనగర్ కోతిరాంపూర్‌కు చెందిన పోతర్ల గట్టయ్య ఏసీబీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. 8-7-166 నంబర్ గల ఆర్‌సీసీ బిల్డింగ్‌ను తనఖా పెట్టి అప్పు తీసుకుంటే.. అదనంగా తనకు చెందిన ఆస్తులను కూడా తాకట్టు పెట్టుకున్నాడని, చివరికి తన బినామీల పేరుమీద బలవంతంగా కరీంనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జీపీఏ రిజిస్ట్రేషన్‌కు బదులు 1608/2013 ప్రకారం సేల్ రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని పేర్కొన్నారు. ఆయన అనుచరుడైన పర్మిందర్‌సింగ్‌ను ఇంటికి పంపించి బలవంతంగా బోయవాడలోని తన ప్రైవేట్ ఫైనాన్స్‌కు పిలిపించి వడ్డీ డబ్బులు కట్టాలని నిర్బంధించారని గట్టయ్య తెలిపారు. 'ఇంటి వద్ద నా తల్లి కర్మకాండలు నిర్వహించాల్సి ఉంది.. తర్వాత వస్తాను..' అన్న కూడా వినకుండా 'వడ్డీ డబ్బులు కట్టి కర్మకాండ జరుపుకో' అని ఆయన అకౌంటెంట్ జ్ఞానేశ్వర్ సమక్షంలో బెదిరించాడని, చేసేది లేక తన కొడుకు పోతర్ల పుర్నేష్ అప్పుతెచ్చి తను విడిపించుకెళ్లాడని గట్టయ్య వివరంగా ఫిర్యాదులు పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై విచారణ జరిపిన ఏసీబీ కరీంనగర్ అడిషనల్ ఎస్పీ టి.సుదర్శన్ మోహన్‌రెడ్డితోపాటు ఇట్టెడి శ్రీపాల్‌రెడ్డి, బానాల రమణారెడ్డి, బొబ్బల లత, బొబ్బల అక్షయ్‌రెడ్డి, ఇట్టెడి సంగీత, ఇట్టెడి ఎల్లారెడ్డిపై కేసు నమోదు చేశారు.

మోహన్‌రెడ్డి కేసులో ఎన్నో మలుపులు.. 26 నెలలుగా సాగుతున్న విచారణలు..

మోహన్‌రెడ్డి ఉదంతం 2015 అక్టోబర్ 29న కెన్‌క్రెస్ట్ విద్యాసంస్థ అధినేత రామగిరి ప్రసాద్ రావు ఆత్మహత్యతో వెలుగుచూసింది. తన చావుకు కారణం ఏఎస్పై మోహన్‌రెడ్డి, వీవీఆర్ కశ్యప్, బీఆర్‌రావు కారణమంటూ సూసైడ్ నోటు రాయడంతోపాటు ప్రసాద్‌రావు భార్య గోమతిప్రసాద్ ఫిర్యాదు మేరకు పై ముగ్గురిపై కరీంనగర్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో 2015 అక్టోబర్ 29న 306 కేసు నమోదు చేశారు. ఈ సమయంలో ఎస్పై శిక్షణలో ఉన్న మోహన్‌రెడ్డిని అత్యంత నాటకీయ పరిణామాల మధ్య అదే నెల అక్టోబర్ 31న అదుపులోకి తీసుకుని విచారించిన అనంతరం నవంబర్1న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. జిల్లా కోర్టు మోహన్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్ విధించింది. ఇదే సమయంలో బాధితులు పెద్ద ఎత్తున బయటకు వచ్చి జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేయడం ప్రారంభించారు. బాధితులు పెరిగిపోవడంతో బొబ్బల మోహన్‌రెడ్డి కేసును 2015 నవంబర్ 3న ఉన్నతాధికారులు సీఐడీ విభాగానికి బదిలీ చేసింది. 2015 నవంబర్ 4న సీఐడీలో ఏఎస్పై హోదాలో ఉన్న మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బాధితులు పెరిగిపోవడంతోపాటు రాష్ట్రంలోని పలువురి పోలీసు అధికారులకు బినామీలు ఉన్నారనే ఆరోపణలు రావడంతో 2015 నవంబర్ 6 నుంచి నాలుగు రోజులపాటు కోర్టును అనుమతితో సీఐడీ అధికారులు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ విచారణలో తన ప్రైవేట్ ఫైనాన్స్‌లో పెట్టుబడి పెట్టిన పలువురి అధికారులు పేర్లు బయటకు వచ్చాయి. 18 పేజీలో కూడిన మోహన్‌రెడ్డి వాంగ్మూలాన్ని 631 సెల్ నంబరను స్వాధీనం చేసుకున్నట్లు కోర్టుకు సమర్పించి రిమాండ్ షీట్‌లో అధికారులు పేర్కొన్నారు. తనకు ఫైనాన్స్‌లో పలువురు పెట్టుబడులు పెట్టారని, కొందరు పోలీసు అధికారులు సహకరించారన్న ఆరోపణలపై కొందరు అధికారులు బదిలీ చేయగా మరికొందరిపై సస్పెన్షన్ వేటు వేసింది. జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లలో మోహన్‌రెడ్డిపై అతని అనుచరులు, బంధువుల పేరు మీద 48 కేసులకు పైగా నమోదు కాగా 43 కేసులను అప్పటి జిల్లా ఎస్పీ జోయల్‌డెవిస్ సీఐడీకి బదిలీ చేశారు. కొత్తగా 56వ కేసును ఏసీబీ అధికారులు నమోదు చేయడం, 2017 ఏప్రిల్ 7న ఏకకాలంలో నాలుగు జిల్లాల్లో దాడులు జరిపి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపగా, ఆ తర్వాత కూడా మోహన్‌రెడ్డిపై ఫిర్యాదుల పరంపర సాగుతోంది.

యువతిపై లైంగికదాడి

జగిత్యాలక్రైం: మండలంలోని వెల్దుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని బావోజీపల్లిలో యువతిపై లైంగికదాడి జరిగింది.ఈ ఘటన బుధవారం జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వెల్దుర్తికి చెందిన యువతి (22) బుధవారం తన బంధువుల ఇంట్లో బీడీలు చేసుకుని రాత్రి 9గంటలకు ఇంటికి వస్తుండగా అదే కాలనీకి చెందిన మోకల ప్రసాద్ బలవంతంగా లాక్కెళ్లి లైంగిక దాడి చేశాడు. గురువారం బాధితురాలి కుటుంబ సభ్యులు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

హత్యకేసులో నలుగురికి జీవితఖైదు

కరీంనగర్ లీగల్/ కోల్‌సిటీ: గోదావరిఖని ఐబీ కాలనీలో బోయిని ప్రశాంత్ ఉరఫ్ సన్నీ అనే యువకుడిని హత్య చేసిన కేసులో నలుగురికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ.. గురువారం కరీంనగర్ 5వ అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారు. గోదావరిఖని సప్తగిరి కాలనీకి చెందిన ప్రశాంత్‌ను 2014 నవంబర్ 11న పాతకక్షలతో కల్యాణ్‌నగర్‌కు చెందిన దాసరి చందు, వినోభానగర్‌కు చెందిన సలిగంటి శ్రీకాంత్, గాంధీనగర్‌కు చెందిన నాయిని దినేష్‌కుమార్, ఎండీ ఆవేజ్ హత్య చేశారు. అప్పటి సీఐ సీహెచ్ శ్రీధర్ వీరిపై కేసు నమోదు చేయగా, డీఎస్పీ ఎస్.మల్లారెడ్డి చార్జిషీటు దాఖలు చేశారు. ప్రస్తుత ఏసీపీ అపూర్వరావు ఆధ్వర్యంలో వన్‌టౌన్ సీఐలు జి.కృష్ణ, ఎ.మహేందర్, కోర్టు కానిస్టేబుల్ ఎస్.రాధాకృష్ణ, రామ్మోహనాచారి 16 మంది సాక్షులను 5వ అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టులో ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీవీ రమణారావు కేసును కోర్టులో వాదించగా, జడ్జి నలుగురు నిందితులకు 14 సంవత్సరాలు యావజ్జీవ కారాగార శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.1500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

మాయల మాంత్రికుడు ఇక లేడు..

- అనారోగ్యంతో సంపత్‌రెడ్డి మృతి
- పరామర్శించిన అడిషనల్ డీసీపీ శ్రీనివాస్


మ్యాజిక్ చేస్తున్న సంపత్‌రెడ్డి (ఫైల్)

వీణవంక(హుజూరాబాద్): మాయల మాంత్రికుడు ఇక లేరు. మంత్రాలు లేవు, తాయత్తులు లేవు అని మూఢనమ్మకాల నిర్మూలనే ధ్యేయంగా ఇంద్రజాల ప్రదర్శన ద్వారా గుర్తింపు పొందిన వైద్యుల సంపత్‌రెడ్డి(42) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సంపత్‌రెడ్డి కొద్ది రోజులుగా డెంగ్యూ, శ్వాస కోశవ్యాధితో బాధపడుతున్నాడు. ఎన్ని ఆస్పత్రులు తిరిగినా నయం కాలేదు. గురువారం స్వగ్రామంలో తుదిశ్వాస విడిచాడు. విషయం తెలిసిన కరీంనగర్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, హోంగార్డు ఆర్‌ఐ శేఖర్, ఎస్పై కృష్ణారెడ్డిలు సంపత్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రూ.5వేల ఆర్థికసాయం అందించారు.

హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తునే

సంపత్‌రెడ్డి హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తూనే మ్యాజిక్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. కరీంనగర్ పోలీస్ కళాజాత బృందంలో సభ్యుడిగా ఎనిమిదేళ్లు పని చేశాడు. సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలపై ఇంద్రజాల ప్రదర్శనలు ఇచ్చేవాడు. జాతీయ స్థాయిలో సుమారు 6వేల ప్రదర్శనలు ఇచ్చాడు.

అ నలుగురు ఎక్కడా..?

- సురేశ్ ముఠాకోసం పోలీసుల అన్వేషణ
- రంగంలోకి నాలుగు బృందాలు

జమ్మికుంట(హుజూరాబాద్): ఫేక్‌చెక్కు తయారీ కేసులో ప్రధాన సూత్రధారి అయిన యాంసాని సురేశ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. రెండు రోజులుగా పోలీసులు జమ్మికుంటలో మకాం వేసి వివరాలు సేకరిస్తున్నా రు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు పోలీసుల అదుపులో ఉండగా సురేశ్, శ్యాంసుందర్, మరో ఇద్దరిని పట్టుకునేందుకు హైదరాబాద్ నాచారం సీఐ విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు బృందాలు జమ్మికుంట, వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాల్లో గాలిస్తున్నారు.

చెక్కుపై లోతుగా విచారణ

బెంగళూర్‌కు చెందిన కంపనీ పేరుతో ఫేక్‌చెక్కు తయారు చేసి రూ.8 కోట్లు శ్యాంసుందర్ పేరుతో రాసింది సురేశేనని పోలీసుల విచారణలో తెలినట్లు సమాచారం. అసలు సురేశ్‌కు ఆ చెక్కు ఎక్కడిది..? కంపెనీ అకౌంట్ నంబర్ ఎలా తెలిసింది అనే వివరాలపై ఆరా తీస్తున్నారు.

ఇసుక లారీ ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలు


గాయపడిన కిషన్

సిరిసిల్లక్రైం: సిరిసిల్లలోని కొత్త పెట్రోల్ బంకు వద్ద ఇసుక లారీ ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలయ్యాయి. ఎల్లారెడ్డిపేట మండలం గుండారంకు చెందిన కిషన్(50) కొత్తపెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న బైక్ షోరూంలో తన ద్విచక్రవాహనాన్ని సర్వీసింగ్ చేసుకోవడానికి వచ్చాడు. రోడ్డు దాటుతుండగా అటువైపుగా వస్తున్న ఇసుక లారీ ఢీకొట్టింది. దీంతో అతడి కాలుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఏరియా ఆస్పత్రికి తరలించారు. పెట్రోల్‌బంకు వద్ద ఇష్టారాజ్యంగా లారీలు, టిప్పర్ ఆగిఉండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు.

ఆటోబోల్తా.. ఒకరు మృతి


గంగయ్య

వేములవాడఅర్బన్: మండలంలోని నూకలమర్రి శివారులో ఆటో బోల్తాపడి ఒకరు మృతి చెందగా.. ముగ్గురు గాయపడ్డారు. మండలంలోని చెక్కపల్లికి చెందిన చొప్పరి లక్ష్మీరాజం ఆటో కొనుగోలు చేసేందుకు బంధువైన చొప్పరిగంగయ్య(70)ను తీసుకుని గురువారం పాజుల్‌నగర్‌కు వెళ్లారు. అక్కడ సెకండ్ హ్యాండ్ ఆటో కొనుగోలు చేశారు. తిరుగు ప్రయాణంలో ఇద్దరు ప్రయాణికులను ఎక్కించుకున్నారు. నూకలమర్రి శివారుకు రాగానే ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఆటోలోని వారందరూ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని సిరిసిల్ల ఆస్పత్రికి తరలించగా గంగయ్య చికిత్స పొందుతూ మృతిచెందాడు. రూరల్‌ఎస్పై రాజశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి


మల్లవ్వ మృతదేహం

చొప్పదండి: మండలంలోని కొలిమికుంట శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది. కొలిమికుంటకు చెందిన తాటికొండ మల్లవ్వ (75) గ్రామంలోని తన ఇంటి నుంచి బయటకు వెళ్లి ప్రధాన రహదారి దాటుతుండగా చొప్పదండి నుంచి కరీంనగర్ వెళ్తున్న ఆటో ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

విషజ్వరంతో వార్డుసభ్యుడి మృతి


నూనె నగేశ్ (ఫైల్)

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం హన్మంతునిపేటకు చెందిన నూనె నగేశ్(38) విషజ్వరంతో గురువారం మృతిచెందాడు. రాంపల్లి పంచాయతీ సభ్యుడైన నగేశ్ పదిరోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో పెద్దపల్లి, కరీంనగర్, హైదరాబాద్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుంటున్నాడు. పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. నగేశ్ మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ-కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

29.6°/12.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం




వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి సన్నిధిలో గురువారం భక్తుల రద్ధీ కొనసాగింది. సాయంత్రం 7 గంటలకు అందిన సమాచారం ప్రకారం గదుల వివరాలు .

కాంప్లెక్స్‌పేరు	ఖాళీల సంఖ్య	అద్దె (రూ.లలో)
అమ్మవారు కాంప్లెక్స్	05	1.000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	23	750
నందీశ్వర సాధారణ	31	350
రాజేశ్వరపురం ఏసీ	03	750
రాజేశ్వర పురం సాధారణ	09	350
లక్ష్మీగణపతి	38	250
పార్వతీపురం స్పెషల్	18	500
పార్వతీపురం సాధారణ	17	200
శివపురం	40	150
శంకరపురం	50	50

పులిహోర లడ్డూ .లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.

– వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	120	బోన్‌లెస్	:	350
చికెన్	:	150	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	170			- కరీంనగర్



Padi-Panta

టమాటాలో సస్యరక్షణ చర్యలు

వ్యవసాయ విస్తీర్ణాధికారి శివరాం

వీణవంక(హుజురాబాద్): 'టామాటా' అన్ని కాలాల్లో పండించే ముఖ్యమైన కూరగాయ పంట. ప్రతి కూరలో టమాటా వేస్తేనే రుచికరం. ఈ పంట ఏడాదంతా కాస్తుండటంతో రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. మార్కెట్లో ఎక్కడ చూసినా ఎక్కువగా కనిపించేది టమాటానే..ఈ పరిస్థితుల్లో పురుగు ఆశించే అవకాశం ఎక్కువ. రైతులు ఎప్పటికప్పుడు పురుగు ఉధృతి ముందే గమనించి నివారణ చర్యలు చేపడితే దిగుబడి ఎక్కువగా పొందవచ్చని వ్యవసాయ విస్తీర్ణాధికారి శివరాం సూచిస్తున్నారు.



శివరాం, ఏఈవో, వీణవంక

తెగుళ్లు..

టమాటాలో ముఖ్యంగా ఆకుముడుత తెగులు వ్యాప్తి చెందుతుంది. ఆకుల మీద, కాండం, కాయల మీద గోదుమ రంగుతో కూడిన మచ్చలు ఏర్పడి క్రమేణ ఆకులు ఎండిపోతాయి. మొక్కదశలో ఉన్నప్పుడు ఎప్పుడైన పంటను ఆశించవచ్చు. నివారణకు మాంకోజెట్ 2గ్రాములు లేదా కాప్టాన్ 3గ్రాములు లీటరు నీటిలో కలిపి 16రోజుల వ్యవధిలో 3నుంచి 4సార్లు పిచికారీ చేయాలి.

పచ్చదోమ..

టమాటాను ఆశించే పురుగుల్లో పచ్చదోమ ఒకటి. ఆకులు అడుగుభాగం నుంచి రసాన్ని పీల్చడం వల్ల ఆకుల చివర్ల పసుపు పచ్చగా మారి క్రమేపి ఆకు అంత ఎర్రబడిపోతాయి. నివారణకు మిథైల్ డెమటాన్ 2మీ.లీ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

కాయతొలుచు పురుగు....

చేనును ఆశించే ముఖ్యమైన పురుగుల్లో కాయ తొలుచు పురుగు ప్రధానమైనది. ఈ పురుగు మొక్కలను ఆశించి ఆకులను కాయలను తినేస్తాయి. దీని ఉధృతి ప్రస్తుతం ఎక్కువగా ఉంది. కాయలు తెంపే సమయంలో నాశనం చేస్తాయి. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఒక్కో సమయంలో పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉంటుంది. దీని నివారణకు ఎర పంటగా బంతి మొక్కలను వేసుకోవాలి. పురుగు ఆశిస్తే మోనోక్రోటోఫాస్ మందును పిచికారీ చేయాలి. ఎకరాకు నాలుగు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకుంటే మంచిది.

వైరస్ తెగుళ్ల..

టమాటాలో రెండు రకాల వైరస్ తెగుళ్ల ఎక్కువగా కనిపిస్తాయి. టుబాకో మొజాయిక్, స్పాటెడ్ విల్ట్ వైరస్ వ్యాప్తి చెందుతాయి. ఈ వైరస్ సోకడం వల్ల మొక్కలు గిడుసుబారి, పూత పిందపుట్టక ఎండిపోతాయి. ఈ వైరస్ తెగులును వ్యాప్తి చెందించే తామర, పునుబంక పురుగుల నివారణకు డైమిథోయేట్ 2మీ.లీ ద్రావణాన్ని లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.



టమాటా చేను



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	140	170

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు





కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లిలో రాత్రిపూట వెలగాల్సిన వీధిదీపం ఇలా పట్టపగలే వెలుగుతోంది. ఇదొక్కటే కాకుండా గ్రామంలో ఉన్న వీధి దీపాలన్నీ ఇలాగే పగటి పూటే వెలుగుతూ దర్శనమిస్తున్నాయి. పాలకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010277735



కొలనూర్ లెవల్ క్రాసింగ్ గేట్ వద్ద నిలిచిన వాహనాలు

ఓదెల: కాజిపేట నుంచి బల్లార్షా సెక్షన్ల మధ్యలోని ఓదెల, కొలనూర్, పొత్కపల్లి రైల్వేస్టేషన్లలోని లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద పైవంతెనల నిర్మాణాలతోపాటు అండర్ బ్రిడ్జిలు మంజూరు కావడంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. చాలా ఏళ్లుగా ఆయా రైల్వేస్టేషన్లలో లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రతినిత్యం రైళ్ల రాకపోకల రద్దీతో ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద వంతెనల నిర్మాణాలను మంజూరు చేశారు. వంతెనలు పూర్తయితే ప్రయాణికులు గంటలతరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకుండా సరైన సమయానికి గమ్యం చేరుకోవచ్చు.

తీరనున్న ఇక్కట్లు

- రైల్వే లెవల్‌క్రాసింగ్ గేట్ల వద్ద పైవంతెనలు మంజూరు
- ఉన్నతాధికారుల పరిశీలన • ప్రయాణికుల హర్షం

ఓదెల మండలంలోని ఓదెల, కొలనూర్, పొత్కపల్లి, గొర్రెడ్డిపేట రైల్వే లెవల్‌క్రాసింగ్ గేట్‌ల వద్ద రాళ్లరాకపోకలు అధికంగా ఉండడంతో ప్రతిరోజూ ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. దీనిపై ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దృష్టిసారించి ఉన్నతాధికారుల వద్దకు సమస్యను తీసుకెళ్లడంతో ప్రయాణికుల ఇక్కట్లను తీర్చేందుకు లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద పైవంతెనలతోపాటు అండర్ బ్రిడ్జిలకు రూ.500 కోట్లు మంజూరు చేశారు. ఈ వంతెనల నిర్మాణం మార్చి నెలలో ప్రారంభం కానున్నాయి. వంతెనలు పూర్తయితే ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకుండా సరైన సమయానికి గమ్యం చేరుతారు. 108 వాహనాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా నేరుగా రోగులకు ప్రాణపాయం లేకుండా వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఓదెల, కొలనూర్, పొత్కపల్లి లెవల్ క్రాసింగ్ గేట్‌ల మీదుగా ప్రయాణం చేసే ఉద్యోగులు ఇక నుంచి సకాలంలో ప్రభుత్వ కార్యాలయాలకు చేరి విధులు నిర్వర్తించవచ్చని పేర్కొంటున్నారు. పైవంతెనల నిర్మాణాలతో జిల్లా కేంద్రానికి అరగంటలో చేరవచ్చని ప్రయాణికులు, ఉద్యోగులు చెబుతున్నారు. దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ సీఈ పింగిళి సతీశ్, ఎస్‌ఈ రాజేందర్‌కుమార్, ఈఈ కృష్ణమూర్తిలు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో పైవంతెనలు, అండర్‌బ్రిడ్జిల నిర్మాణాలకు ఇటీవల స్థలాన్ని పరిశీలించారు. ప్రజల ఆస్తులకు ఎలాంటి నష్టం జరుగకుండా గ్రామశివారులో నిర్మించనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

మార్చిలో పనులు ప్రారంభమవుతాయి..



ఓదెల, కొలనూర్, పొత్కపల్లి లెవల్ క్రాసింగుగేట్‌ల వద్ద మార్చిలో పైవంతెనలు, అండర్‌బ్రిడ్జిల నిర్మాణం పనులు ప్రారంభమవుతాయి. చాలా ఏళ్లుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న కష్టాలను రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వంతెనలను మంజూరు చేయించాను. ప్రజల ఆస్తులకు ఎలాంటి నష్టం జరుగకుండా నిర్మాణాలు జరుగుతాయి.

– దాసరి మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్యే, పెద్దపల్లి

ఇబ్బందులు తొలగుతాయి..



లెవల్‌క్రాసింగ్ గేట్ల వద్ద పైవంతెనలు మంజూరు కావడంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగుతాయి. గంటల తరబడిగా రైళ్లరాకపోకలతో 108 వాహనాలు నిలిచి ప్రాణాలుపోతున్నాయి. చాలాఏళ్లుగా ఎదురుచూస్తున్న గ్రామస్తుల, ప్రయాణికుల కలలు నిజమయ్యాయి. – ఆకుల మహేందర్, సర్పంచ్, ఓదెల

108 వాహనాలకు తప్పిన ఇబ్బందులు



ఓదెల, కొలనూర్, పొత్కపల్లిలలో రైల్వే పైవంతెనలు మంజూరు కావడంతో 108 వాహనాలకు ఇబ్బందులు తప్పనున్నాయి. దీంతో రోగులకు సరైన సమయంలో వైద్యం అంది ప్రాణపాయం తప్పుతుంది. రైళ్ల రాకపోకల రద్దీతో నిత్యం గేటు పడడంతో వాహనాలు గంటల తరబడి ఆగిపోతున్నాయి. ఇబ్బందులు తొలగుతాయి.

– కోట గొపాల్‌రెడ్డి, ప్రయాణికుడు, మడక

సకాలంలో చేరుతాం



ఓదెల, కొలనూర్, పొత్కపల్లి రైల్వేస్టేషన్ల పరిధిలో పైవంతెనలు, అండర్‌బ్రిడ్జిలు మంజూరు కావడంతో ఉద్యోగులు తమ కార్యాలయాలకు సకాలంలో చేరుతారు. గంటల తరబడి గేట్లు పడడంతో ఉద్యోగులు విధులు నిర్వర్తించాలంటే ఇబ్బందులు ఉండేవి. ఆయా గ్రామాల్లోకి వెళ్లే చిరు ఉద్యోగులు కూడా సకాలంలో చేరుతారు.

– జి.శ్రీనివాసరావు, తహసీల్దార్, ఓదెల

న్యూస్ బాక్స్

ఘనంగా పోచమ్మ బోనాలు

సుల్తానాబాద్: మండలంలోని సుద్దాలలో సరస్వతి కళా మండలి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. సర్పంచ్ కాసర్ల అంజలి అనంతరెడ్డి, నాయకులు సజయ్, దయాకర్, ఒజ్జ శ్రీనివాస్, సతీశ్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

జూలపల్లి: ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏరియర్స్ ఇప్పించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్‌కు గురువారం వినతిపత్రం అందించారు. జీవో నం.14 ప్రకారం పెరిగిన వేతనాలు మంజూరు కాలేదన్నారు. నాయకులు నాగరాజు, వరప్రసాద్, లక్ష్మిరాజం, రమేష్‌లున్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

ఓదెల: తాగునీటిఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ ఖైరున్నీసాతాజ్ అన్నారు. కొలనూర్ సబ్‌స్టేషన్ సమీపంలో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.లక్ష వ్యయంతో చేతిపంపు పనులను గురువారం ప్రారంభించారు. రానున్న వేసవి దృష్ట్యా ముందస్తుగా సమస్యను అధిగవించటానికి చేతిపంపులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె సంజీవరెడ్డి, కార్యదర్శి రాజేందర్, వార్డు సభ్యులు పుల్ల సదయ్యగౌడ్, జక్కుల మదు, పల్లపు కొంరయ్య, కొల్లూరి మధునయ్య, నాయకులు దేవిడి శ్యాంరెడ్డి, దురిశెట్టి నర్సయ్య పాల్గొన్నారు.

కార్యదర్శి సస్పెన్షన్‌పై విచారణ

ఎలిగేడు: మండలంలోని నర్సాపూర్ పంచాయతీ కార్యదర్శి పున్నమయ్య విధులకు అనుమతి లేకుండా గైర్హాజరవుతూ, నిర్లక్ష్యం చేస్తున్నాడని ఎంపీడీవో జిల్లా పంచాయతీ అధికారికి నివేదించగా గత నెలరోజుల క్రితం పున్నమయ్యను అప్పటి ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి సస్పెండ్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సుల్తానాబాద్ ఎంపీడీవో వినోద్ పంచాయతీ కార్యదర్శి పున్నమయ్య సస్పెన్షన్‌పై గురువారం ఎంపీడీవో వేణుగోపాల్‌రావును వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మహారాష్ట్ర సీఎం దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

పెద్దపల్లిటౌన్: మహారాష్ట్రలో దళితులపై జరిగిన దాడులకు నిరసనగా పెద్దపల్లిలోని కమాన్‌చౌరస్తా వద్ద కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర సీఎం దేవేంద్రఫడ్నవిస్ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈసందర్భంగా టీపీసీసీ సభ్యుడు ఈర్ల కొమురయ్య, గీట్ల సవితారెడ్డి మాట్లాడుతూ బీమాకోరేగాలో జరిగిన యుద్ధానికి 200ఏళ్లు పూర్తయిన సందర్భంగా శాంతియుతంగా దళితులు నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ శక్తులు దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడులను నిరసిస్తూ మహారాష్ట్ర వ్యాప్తంగా బంద్ తలపెట్టగా మహారాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించి, అణచివేయాలని కుట్ర పన్నడానికి నిరసనగా పెద్దపల్లిలో రాజీవ్‌రహదారిపై రాస్తారోకో నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారు. రహదారిపై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసులు ఆందోళనకారులను అడ్డుకుని దిష్టిబొమ్మను లాక్కునేందుకు ప్రయత్నించగా కార్యకర్తలు దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు భూషనవేని సురేశ్‌గౌడ్, మంథని నర్సింగ్, బండారి సునీల్‌గౌడ్, సర్వర్‌పాషా, కుంభం సంతోశ్, కడార్ల శ్రీనివాస్, గంగుల సంతోశ్, అంజయ్య, కనుకుంట్ల సదానందం, భరత్, సంపత్, పూరెల్ల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

రహదారులు బాగు చేయండి



పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడలో రోడ్లు అధ్వానంగా మారి నడిచేందుకు వీలు లేకుండా మారుతున్నాయి. అక్కడక్కడ వేసిన సీసీ రోడ్లు సైతం బీటలు వారడంతో మోటారు సైకిళ్లు కూడా దెబ్బతింటున్నాయి. అధ్వానంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేసి ప్రజల ఇబ్బందులు దూరం చేయాలి.

– భూతగడ్డ రుషి, పెద్దపల్లి

కేటీఆర్‌ను కలిసిన శంభీపూర్ రాజు



ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్ రాజు జన్మదినం సందర్భంగా గురువారం మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన వెంట ఎంపీ బాల్కసుమన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

హమ్ భారత్‌కి సంతాన్ హై

- ప్రపంచ యువతకు వివేకానంద ఆదర్శం
- శాంతిదూత, గాంధేయవాది డా.సుబ్బారావు

పెద్దపల్లిఅర్బన్: ఐక్యరాజ్య సమితిలో ఉన్న 193 దేశాల్లో భారత్ గొప్ప దేశమని గాంధేయవాది, శాంతిదూత, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ సేలం నంజుండెయ్య సుబ్బారావు అన్నారు. గాయత్రి విద్యా సంస్థలు, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ తెలంగాణ సంస్థలు సంయుక్తంగా స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో గురువారం నిర్వహించిన జాతి నిర్మాణంలో యువత అనే అంశంపై ఆయన ప్రసంగించారు. దేశంపట్ల తన దృక్పథాన్ని ప్రపంచానికి చాటి, యువతలో ఉత్తేజాన్ని నింపిన స్వామి వివేకానంద ఆదర్శనీయమన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం కులాలు, మతాల పేరుతో విభజించాలని చూస్తున్న ముష్కరుల నుంచి



మాట్లాడుతున్న సుబ్బారావు

దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడే బాధ్యతను యువత చేపట్టాలన్నారు. విభిన్న సంస్కృతులకు నిలయమైన భారతదేశంలో 17 అధికారిక భాషలతో పాటు వివిధ రకాల ఆచార వ్యవహారాలు కొనసాగటం మన దేశ గొప్పతనమని పేర్కొన్నారు. దేశంలో మనుగడ సాగిస్తున్న ప్రతీ ఒక్కరూ భరతమాత సంతానమేనని, అందులో ఎలాంటి సందేహాలకు తావుండకూడదని స్పష్టం చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల భాషా, సంస్కృతులపై చేసిన ప్రదర్శన అందరిలో దేశభక్తిని రగిలించింది. నిర్వాహకులు నరేంద్రబాయి, మేర్గ శంకర్, ఎల్లంకి శ్రీనివాస్, రామకృష్ణ, గంట నారాయణ, కావేటి రాజ్ గోపాల్, కంకటి శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

ఆడపిల్లలను మగవారితో సమానంగా చూడాలి

- బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర చైర్మన్ విజయలక్ష్మి



మాట్లాడుతున్న విజయలక్ష్మి

కరీంనగర్‌సిటీ: ఆడపిల్లలను మగవారితో సమానంగా చూడాలని బీజేపీ బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర చైర్మన్ విజయలక్ష్మి కోరారు. గురువారం కరీంనగర్ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను పురిటిలోనే తొలగించుకుంటుండడం బాధాకరమన్నారు. సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని గుర్తు చేశారు. ఆడపిల్లలను సమాజంలో గర్వంగా బతికేలా చూడాలని, అందుకు ప్రతీ తల్లిదండ్రులు చదివించాలని కోరారు. కరీంనగర్‌లోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల్లో చిన్నపిల్లలకు దొడ్డుబియ్యం, చిన్నపాటి గ్రుడ్లు అందించడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ సన్నబియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. అదే విధంగా ప్రభుత్వ బాలికల పాఠశాలను సందర్శించి ఉన్నత చదువులు, తదితర అంశాలపై విద్యార్థినుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆమె వెంట బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుజాత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాళ్లు దామెర మాధవి, వెల్గం రాజు, రేణుక, ఎఫ్‌సీఐ డైరెక్టర్ ఉప్పు రవి, జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లపెల్లి హరికుమార్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొండూరి అనిల్, నాయకులు ఇసాక్. నరేందర్ ఉన్నారు.

కాకతీయ కాలువను పరిశీలించిన సీఈ

మానకొండూర్: ఎస్సారెస్పీ కాకతీయ ప్రధాన కాలువతో పాటు, ఉప కాలువలను ఎస్సారెస్పీ చీఫ్ ఇంజినీర్ (సీఈ) శంకర్ పరిశీలించారు. ఎల్ఎండీ నుంచి దిగువకు నీటిని విడుదల చేసిన విషయం తెలిసిందే. గురువారం తిమ్మాపూర్, మానకొండూర్, వీణవంక, శంకరపట్నం మండలాల పరిధిలో డీబీఎం 6, 07, డీబీఎం12, 13, వాటి పరిధిలోని 4ఎల్, 6ఎల్ కాలువలను పరిశీలించారు. ఇటీవల ఉప కాలువల పరిధిలో జరిగిన మరమ్మతు వివరాలలు తెలుసుకున్నారు. ఆయా కాలువల పరిధిలో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ, లైనింగ్ పనులు పరిశీలించారు. రైతులు కాలువలకు గండ్లు పెట్టకుండా చూడాలని, చివరి భూములకు సాగునీరందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఈఈ శ్రీనివాస్, డీఈ అస్మత్ అలీ, జేఈ రాంబాబు ఉన్నారు.

జూడో పోటీల్లో ప్రతిభ



నవ్య

కరీంనగర్ స్పోర్ట్స్: ఢిల్లీలో జరుగుతున్న 63వ జాతీయస్థాయి పాఠశాలల అండర్ –14 జూడో చాంపియన్ షిప్ పోటీల్లో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలకు చెందిన పి.నవ్య సత్తా చాటింది. 36 కేజీలలోపు విభాగంలో త్రిపుర రాష్ట్రానికి చెందిన క్రీడాకారిణితో హోరాహోరిగా తలపడి రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జి.అశోక్ కుమార్, జూడో సంఘం అధ్యక్ష,కార్యదర్శులు కడారు అనంతరెడ్డి, గసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, కోచ్ రవిమాత్రె, స్పోర్ట్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఫహీం, స్టేడియం సూపరింటెండెంట్ సిద్దారెడ్డి, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నేడు గిరిజన రైతుల సదస్సు

జగిత్యాల అగ్రికల్చర్: మండలంలోని పొలాస వ్యవసాయ పరిశోధన స్థానంలో శుక్రవారం చిత్రవేణిగూడెంలోని గిరిజన రైతులకు నూనెగింజల పంటలపై సదస్సు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ కన్వీనర్ కిరణ్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశోధన స్థానం ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ పద్మజతో పాటు సీనియర్ శాస్త్రవేత్త వెంకటయ్య ఇతర శాస్త్రవేత్తలు పాల్గొని అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

అలిశెట్టి పురస్కారానికి బూర్ల ఎంపిక



వెంకటేశ్వర్లు

సప్తగిరికాలనీ(కరీంనగర్): తెలంగాణ రచయితల వేదిక కరీంనగర్ జిల్లా శాఖ అభ్యుదయ సాహిత్యంలో అత్యంత కృషి చేస్తున్న వారికి ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేస్తున్న విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ స్మారక సాహిత్య పురస్కారానికి తెలుగు సహాయ ఆచార్యులు, రచయిత బూర్ల వేంకటేశ్వర్లు ఎంపికయ్యారు. వాకిలి, రంగుల విల్లు, పెద్ద కచ్చురం, బాయి గిర్క మీద ఊరవిశ్క, రెండు పక్షులు ఒక జీవితం తదితర కవితా సంపుటాలను వెలువరించి సాహితీ రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు. జిల్లా శాఖ అధ్యక్షుడిగా కొనసాగిన కాలంలో ఎన్నో నూతన కార్యక్రమాలను శ్రీకారం చుట్టారు. ఈ నెల 12న అలిశెట్టి జయంతి సందర్భంగా రూ. 5వేల నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అందజేస్తారని జిల్లా అధ్యక్షుడు కూకట్ల తిరుపతి తెలిపారు.


టీఆర్ఎస్ సర్కార్‌లో దళితులపై కేసులు

- ఎమ్మెల్యే రమసమయితో గద్దపాక దళిత కాలనీ మహిళల వాదన

శంకరపట్నం(మానకొండూర్): టీఆఎస్ ప్రభుత్వంలో కరెంటోళ్లు దళితులను జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని గద్దపాక గ్రామ దళిత కాలనీ మహిళలు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మొరపెట్టుకున్నారు. గురువారం సింగిల్ విండో గోదాం ప్రారంభించిన ఎమ్మెల్యేకు దళిత కాలనీ మహిళలు ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారులు జారీ చేసిన నోటీసులు చూపించారు. మీటర్లు బిగించుకోవాలని ఎమ్మెల్యే సూచించడంతో 50 ఏళ్లనుంచి ఎప్పుడూ కరెంట్ బిల్లులు కట్టలేదు. గిప్పుడు బిల్లులు కట్టకుంటే జైలుకు పంపుతామని అధికారులు బెదిరిస్తున్నారని, టీఆర్ఎస్ సర్కార్‌లో కేసులు పెడుతున్నారని ఆరోపించారు. నిబంధనల ప్రకారం మీటర్లు బిగించుకుంటనే న్యాయం చేపిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



ఎమ్మెల్యేతో వాగ్వాదం చేస్తున్న మహిళలు




రాష్ట్రంలో ప్రాజెక్టులు: 149

లబ్ధిదారులు: 22,28,150

అంగన్‌వాడీ సెంటర్లు



> అంగన్‌వాడీ సెంటర్లు అనుకున్న లక్ష్యాన్ని అందించడం లేదు. కేవలం చిన్న పిల్లలను రెండు మూడు గంటలు కూర్చోబెట్టి పంపించే కేంద్రాలుగా మారిపోయాయి. అసలు తొలి సంరక్షణ విద్య చాలా సెంటర్లలో కొనసాగడం లేదు. కేవలం ఆహారం పెట్టేసి ఇళ్లకు పంపుతున్నారు.



అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్లు మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైం టేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది.



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా.. సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమిలో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

బతుకు చిత్రం

"వారిదో వింతైన జీవనం.. ఊరి చివరన గుడిసెలు.. వెన్నెల వెలుగే వారి జీవితానికి వెలుగులు.. ఉమ్మడి కుటుంబం వారి బతుకు పోరాటానికి ప్రతీక. సొంతిల్లు లేదు.. సొంతూరు ఉండదు.. వారు బహుదూరపు బాటసారులు.. ఊళ్లో పండుగైతే ఇంట్లో పండుగైనట్లు సంబర పడతారు. పల్లె సంస్కృతికి అద్దం పడుతూ గంగిరెద్దులను వెంట వేసుకుని పల్లెల్లో ఆడిపాడుతారు. గంగిరెద్దు.. పొట్టేలు విన్యాసాలతో చూపరులను ముగ్ధులను చేస్తారు. వారే గంగిరెద్దుల కులస్తులు. ఖరీఫ్ వరికోతలు పూర్తయి.. సంక్రాంతి పండుగ వస్తున్న తరుణంలో పల్లెల్లోకి వచ్చి సందడి చేస్తున్నారు. ఈ సందర్భంగా వారిని జీవన పోరాటంపై 'బతుకుచిత్రం' కథనం...



డూ..డూ.. బసవన్న

- గంగిరెద్దు ఆటలు.. పల్లె సంస్కృతికి బాటలు
- ఊరు పదానికి వారధులు
- సంచార జీవులు.. ఊరి చివర గుడిసెలు
- ఉమ్మడి కుటుంబానికి ప్రతీక
- ఇదీ.. గంగిరెద్దుల వారి బతుకు చిత్రం

మల్యాల(చొప్పదండి): అయ్యగారికి దణ్ణం పెట్టు.. అవ్వగారికి దణ్ణం పెట్టు..రైతన్నలకు దీవెనలియ్యి బసవన్న.. అంటూ ఊరూరా తిరుగుతూ పల్లె సంస్కృతిని కాపాడుతున్నారు గంగిరెద్దులవారు.ఏడాదిలో తొమ్మిది నెలలు ఊరూరా తిరుగుతూ..గంగిరెద్దు ఆటలు..పొట్టెలు కొట్లాటలతో సందడి చేస్తారు. ఇంటింటా యాచిస్తూ పొట్ట పోసుకుంటారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో..



పొట్టేలుతో విన్యాసం..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో గంగిరెద్దుల కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ప్రాంతంలోని ధర్మరాజుపల్లిలో 500 కుటుంబాలు, కందుగులలో 150 కుటుంబాలు, చిగురుమామిడిమండలంలో 100, జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నర్సింహులపల్లిలో 100 కుటుంబాలు, పెద్దపల్లి జిల్లా గర్రెపల్లి శివారులో 50 కుటుంబాలు ఉన్నాయి. వీరే కాక ఉమ్మడి జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో వీరు సంచార జీవనం గడుపుతుంటారు.



వస్తువులు విక్రయించేందుకు వెళ్తున్న మహిళలు

పల్లె సంస్కృతికి.. వారధులు



గంగిరెద్దు విన్యాసం

ఏడాదంతా గ్రామాల్లో సంచరిస్తూ.. గంగిరెద్దుల ఆటలతో సంస్కృతి, సంప్రదాయాలను వివిధ గ్రామాల్లో ప్రచారం చేస్తూ వారధులుగా నిలుస్తున్నారు. దానం చేసిన వారిని స్మరిస్తూ ఆటలు ఆడుతారు. 'డూ..డూ.. బసవన్న వచ్చాడు తల్లి..ఏరువాకా సాగరో రన్నో రైతన్న'..అంటూ స్వయంగా తయారు చేసిన వాయిద్యం సొన్నాయితో పాటలు పాడుతూ ఇంటింటికి తిరిగి యాచిస్తుంటారు. గంగిరెద్దుల ఆటకు గ్రామాల్లోని కొందరు తమ కుటుంబీకుల పేరుమీదుగా గొర్రె పొట్టేలను, మరికొంతమంది తమ పూర్వీకుల పేరుమీదుగా ఆభరణాలు దానం చేస్తుంటారు. పట్టణీకరణతో పల్లె సంస్కృతి కనుమరుగవుతున్నా.. ఏటా గ్రామాల్లో తిరుగుతూ గంగిరెద్దుల ఆటలు ఆడుతూ పల్లె సంస్కృతికి ప్రాణం పోస్తున్నారు.

చిమ్మ చీకటే.. వెన్నెల వెలుగులు..

ఏడాదిలో తొమ్మిది నెలలపాటు గంగిరెద్దులతో గ్రామాల్లో సంచరిస్తుంటారు. ఊరి చివరి పొలాల్లో గుడిసెలు వేసుకుని, పురుషులు గంగిరెద్దు ఆటలు ఆడిస్తుండగా, మహిళలు కట్టెలు ఏరుకుని వచ్చి, బండరాళ్లపై అన్నం ఉడకబెట్టి, చిమ్మచీకట్లోనే వెన్నెల వెలుగులను వెదుకుతూ కాలం వెళ్లదీస్తున్నారు. మహిళలు దువ్వెనలు, పిన్నీసులు, కాంటలు, దువ్వెనలు, సబ్బు డబ్బాలు ఊరూరా తిరిగి విక్రయిస్తున్నారు.

ఉమ్మడి కుటుంబానికి ప్రతీక..

ఉమ్మడి కుటుంబానికి గంగిరెద్దులవారు ప్రతీకగా నిలుస్తున్నారు. గంగిరెద్దుల ఆటల కోసం గ్రామాలు పంచుకున్నప్పటికీ ఆయా గ్రామాల్లో ఉమ్మడిగా ఆటలు ఆడుతున్నారు. మూడు తరాలుగా గంగిరెద్దు ఆటలు ఆడే నర్సింహులపల్లికి చెందిన బత్తిని కుటుంబ సభ్యులు అందరూ కలిసిమెలసి ఉంటున్నారు. 50మంది ఒకోచోట గుడిసెలు వేసుకుని ఉమ్మడిగా కలిసిమెలసి జీవిస్తున్నారు.



తాతల నాటి నుంచి..

మా తాతల నాటి నుండి గంగిరెద్దుల ఆటలే ఆడుతున్నాం. నా కొడుకులు, వాళ్ల కొడుకులు ఇప్పుడైతే గంగిరెద్దు ఆటలు ఆడుతున్నరు. ఆ తర్వాత తరం ఎట్ల ఉంటదో. ఏ ఊరికిపోయినా గంగెడ్లోడ్లు అచ్చిండ్రంటే ఆడబిడ్డ లెక్క చూసింద్రు.

– బత్తుల అంకూస్, నర్సింహులపల్లి



మాదంతా ఒకటే కుటుంబం

మా చిన్నబాపు, మా బాపు, మేం అందరం కలిసే ఉంటాం. ఒక్కరికి ఆపదొచ్చినా అందరం ఆదుకుంటాం. ఊర్లళ్ల గంగెద్దుల ఆటలు ఆడినన్ని రోజు ఆ ఊరి పొలిమేరల్లో ఉంటాం. కష్టమైన..సుఖమైన కలిసే పంచుకుంటం.

– బత్తుల చిన్నగంగయ్య, నర్సింహులపల్లి



ఊళ్లో పండగైతే..మా ఇంట్లో పండగే..

మేం ఉండే చుట్టు పక్కల గ్రామాల్లో ఎక్కడ పెండ్లి అయినా..సావైనా..పురుడైనా.. పుట్టెంటుకలైనా..మా ఇంట్లో వారిగా భావిస్తాం. సచ్చినకాడ..పెండ్లిళ్ల కాడ సన్నాయి ఊదుతం. వాళ్లు ఇచ్చే పైసలతో బుక్కెడు ఎక్కువబువ్వ తింటాం.

– బత్తుల రాయమల్లు, నర్సింహులపల్లి

బ్యాగు భారం తగ్గేదెన్నడో..?



సిరిసిల్లఎడ్యుకేషన్: చదువు చారెడు.. బలపాలు దోశడు.. అన్నట్లు తయారైంది నేటిపాఠశాల విద్యా విధానం. ఆడుతూ.. పాడుతూ పలకా, బలపం పట్టి బడికి వెళ్లాల్సిన చిన్నారులు.. వీపులపై కనీసంగా మూడు నుంచి పదికిలోల పుస్తకాల సంచుల భారాన్ని మోస్తున్నారు. అక్షరజ్ఞానం దేవుడెరుగు.. అనతికాలంలో కాళ్ల, కీళ్ల నొప్పులతో ఆస్పత్రి పాలవుతున్నారు. బ్యాగ్‌బరువును తప్పించడానికి 2017- 18 విద్యాసంవత్సరం ఆరంభంలో తెలంగాణ ప్రభుత్వం పలు నిబంధనలు విధించింది. వాటిని విధిగా అమలు చేయాలని విద్యాధికారులను ఆదేశించింది. విద్యాసంవత్సరం ముగిసే సమయం దగ్గర పడుతున్నా.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదేశాలు అమలుకు నోచుకోవడం లేదు.

- అమలుకు నోచుకోని ఆదేశాలు
- రోగాల బారిన పడుతున్న విద్యార్థులు
- పది కిలోల బ్యాగులు మోస్తున్న బాలలు
- చోద్యం చూస్తున్న అధికారులు..
- కాగితాలకే పరిమితమైన ‘నో బ్యాగ్ బర్డెన్’
- పర్యవేక్షణ లేదు.. పట్టింపు లేదు
- మూడు నెలల్లో ముగియనున్న విద్యా సంవత్సరం

పసిమొగ్గలపై ‘కేజీ’ల భారం...

అక్షరజ్ఞానాన్ని అందుకునే పసిమొగ్గలు కార్పొరేట్ హంగుల పుణ్యామా అని కేజీల కొద్దీ భారాన్ని పుస్తకాల బ్యాగు రూపంలో మోస్తున్నారు. ‘అఆ’ లు నేర్చుకోవడానికి పలకాబలపం సరిపోతుందని పాతికేళ్ల నాటి అనుభవజ్ఞులైన వారెవరైనా చెబుతారు. కానీ నేడు క్రాఫ్ట్ బుక్స్‌అని, రైమ్స్ బుక్స్ అని, కంప్యూటర్ పుస్తకాలని విద్యాలయానికి అప్పుడే అడుగుపెట్టిన పిల్లలపై యాజమాన్యాలు పుస్తకాల భారాన్ని మోపుతున్నాయి. నర్సరీ(ప్రీపేకేజీ), ఎల్‌కేజీ, యూకేజీ పేర్లతో కేజీల చొప్పున పుస్తకాల సంచి తగిలించే విద్యావిధానం కొనసాగుతోంది. ఒకటో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థుల వరకు పుస్తకాల భారం కనిష్టంగా మూడు కిలోల నుంచి ముప్పై కిలోలు ఉంటుందన్నా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ఒక్కో బ్యాగులో ముప్పై నోటుబుక్కులు.. ఆరు నుంచి ఎనిమిది పుస్తకాలు, రెట్టింపుస్థాయిలో గైడ్స్, ఇతర పుస్తకాలు కలిసి బస్తేడు అవుతున్నాయి.

‘కార్పొరేట్’లో మరింత అధికం...

ప్రభుత్వ, మధ్యతరగతి విద్యాసంస్థలలో విద్యనభ్యశించే విద్యార్థులతో పోల్చితే కార్పొరేట్ విద్యాలయాల్లో విద్యార్థులపై పుస్తకాల భారం అధికంగా ఉంది. సాధారణ సెలబస్ తోపాటు, ఐఐటీ, ఇంజనీరింగ్ కోర్సులను చేజిక్కించుకునేందుకు అవసరమైన విద్యనందిస్తామని ప్రకటనలకు పోయి విద్యార్థులకు అవసరం లేకున్నా.. పలు పుస్తకాలు అంటగడుతున్నట్లు విమర్శలు అధికంగా ఉన్నాయి.

విద్యాశాఖ అదేశాలేమంటే..

పాఠశాల విద్యార్థులకు బడిబ్యాగుల భారాన్ని తగ్గించే క్రమంలో ప్రభుత్వ ఉత్తర్వు నంబర్ 22, గతేడాది జూలై 18న జారీ చేసింది. కొన్ని జిల్లాలో చేసిన సర్వే ఆధారంగా ప్రీప్రైమరీ విద్యార్థుల బ్యాగు భారం 6 నుంచి 12 కేజీలుందని, అ తర్వాత తరగతి విద్యార్థుల బ్యాగులు 12 నుంచి 20 కిలోల భారం ఉన్నట్లు తేలింది. సెకండరీ స్థాయి విద్యార్థుల బ్యాగుభారం 30వరకు ఉందని తేలడంతో ఈ విధానం విద్యార్థుల ఆరోగ్యానికి గొడ్డలిపెట్టని అధికారులు గుర్తించి దానిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు తెలిపారు. దీన్ని నియంత్రించేందుకు జీవోనం. 17 విడుదల చేసింది.

తల్లిదండ్రులపై భారమే...

తమ పిల్లలకు పుస్తకాలు కొనడం నుంచి పాఠశాలకు తీసుకెళ్లడం వరకు తల్లిదండ్రులపై భారం పడుతోంది. గోనె సంచంత పుస్తకాలను తమ పిల్లలు మోయలేరని తల్లిదండ్రులే భుజానికి వేసుకుని బడిలో దింపుతున్నారు. బ్యాగు అధిక బరువు ఉందని.. తాను మోయలేనని చెప్పినా వాటి తగ్గించేందుకు ప్రయత్నాలు చేయాల్సిన తల్లిందండ్రులు ఆ పైపుగా అడుగులు వేయకపోవడం బాధాకరం. బ్యాగు బార్డెన్ తగ్గించడానికి ఉన్న నిబంధనలు అమలు చేయాలని విద్యాలయాల యాజమాన్యాలను కోరడం లేదు.

చర్యలు శూన్యం...

పాఠశాల స్థాయిలో బోధన చేయాల్సిన సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ విద్యాసంవత్సర ఆరంభంలో వెనకడుగు వేసింది. నర్సరీ నుంచి 5వ తరగతి వరకు పుస్తకాలు అందిస్తామని విద్యా శాఖ మంత్రి, అధికారులు ప్రకటించినా విద్యాసంవత్సర ప్రారం భంలో మాట మార్చారు. దీంతో ఎవరికి ఇష్టమచ్చిన పుస్తకాలను వాళ్లు వాడుతుండడంతో బ్యాగుబరువు పెరిగిపోతోంది. దీనిని పర్యవేక్షణ చేయాలని మళ్లీ ఆదేశాలు వచ్చినా క్షేతస్థాయిలో అమలు శూన్యంగా మారిపోయింది.

తరగతులు	పుస్తకాల బ్యాగు భారం
1 నుంచి 2	1.5 కేజీలు
3 నుంచి 5	2 నుంచి 3 కేజీలు
6 నుంచి 7	4 కేజీలు
8 నుంచి 9	4.5 కేజీలు
తరగతి 10	5 కేజీలు



అధిక భారంతో అనారోగ్యమే..



పాఠశాల విద్యార్థులకు అధిక భారం ఉన్న బ్యాగులు వేయడం వల్ల వెన్నుపాము, కీళ్ల నొప్పులు వస్తాయి. చిన్న వయస్సులో చేసే ప్రతీది పెద్దయ్యాక వాటి ప్రభావం ఉంటుందని గమనించాలి. ప్రభుత్వ ఆదేశాల్లో బ్యాగు భారం మంచిగా నిర్ణయించారు. దానిని అమలు చేస్తే మంచిది. ప్రస్తుతం ఉన్న పిల్లల బ్యాగులు భారం ఎక్కువగా ఉంది.

– మురళీధర్‌రావు, పిల్లల వైద్యనిపుణుడు, రాజన్న సిరిసిల్ల

నిబంధనలు అమలు చేయాలని చెప్పాం..



బ్యాగుభారాన్ని తగ్గించడానికి ఉన్న ఆదేశాలను పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల అధికారులు తెలిపాం. దీనిపై ఇప్పటికే విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం చేసి నిబంధలు తెలిపాం. కొన్ని విద్యాలయాలు వీటిని పాటిస్తున్నాయి. బ్యాగులను పాఠశాలలో ఉంచేందుకు స్థలాన్ని కేటాయించాలని చెప్పాం. మళ్లీ చర్యలకు వెళ్తాం.

– రాధాకిషన్, డీఈవో, రాజన్న సిరిసిల్ల

సింగరేణి సిగలో మరో 'ఓపెన్‌కాస్ట్'

● 2020 నాటికి మేడిపల్లి ఓసీపీ మూసివేత ● దాని స్థానంలో జీడీకే 5వ ఓసీపీ ఏర్పాటుకు చర్యలు

గోదావరిఖని(రామగుండం): సింగరేణి విస్తరించిన రామగుండం ఏరియాలో మరో ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు ఏర్పాటు కాబోతుంది. 2020 నాటికి ఆర్జీ–1 ఏరియాలోని మేడిపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు మూసివేతకు గురవుతుండగా...దానిస్థానంలో జీడీకే 5వ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు యాజమాన్యం ముందుకెళుతోంది. ఇందులో భాగంగా రహదారులు, కాలువలను దారి మళ్లించేందుకు చర్యలు చేపడుతూ నివేదికల తయారీలో నిమగ్నమైంది.



ఓసీపీగా మారనున్న జీడీకే 5వ గని

5వ ఓసీపీ ఏర్పాటు

సింగరేణి ఆర్జీ–1 పరిధిలో మేడిపల్లి ఓసీపీని ఏర్పాటుచేయగా...అందులో బొగ్గు నిల్వలు పూర్తయ్యే పరిస్థితి కనిపిస్తుండడంతో దానిని 2020 నాటికి మూసివేయాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈక్రమంలో దీనికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తిని వెలికితీయాలనే ఉద్దేశంతో జీడీకే 5వ గనిని ఓసీపీగా మార్చుచేయాలని ప్రణాళికలు రూపొందించింది. జీడీకే 5వ గనిని 1961లో ప్రారంభించగా ఇందులో 36 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలున్నాయి. ఇంకా 16 మిలియన్ టన్నుల బొగ్గునిల్వలను 32 ఏళ్ల వెలికితీసే అవకాశం ఉంది. గతంలో మూసివేసిన జీడీకే 5ఏ గనిని కలిపేసి రెండు గనులను ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుగా మార్చి బొగ్గు ఉత్పత్తి చేయనున్నారు. 2019 నవంబర్ నాటికి ఈ ఓసీపీని ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి ప్రజల ఆమోదంతో ఈ ఓసీపీని ప్రారంభం చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ఉత్పత్తి లక్ష్య సాధన దిశగా...

సింగరేణి ఆర్జీ–1 ఏరియాలో నాలుగు భూగర్భ గనులతో పాటు ఒక మేడిపల్లి ఓసీపీతో ప్రస్తుతం 61.09 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ణయించారు. ఇందులో భూగర్భగనుల ద్వారా ఆశించిన బొగ్గు ఉత్పత్తి రావడం లేదు. మేడిపల్లి ఓసీపీ నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గుతోనే ఆర్జీ–1 లక్ష్యాన్ని భర్తీచేస్తున్నారు. ఈ క్రమంలో మేడిపల్లి ఓసీపీని మూసివేస్తే దానినుంచి వచ్చే బొగ్గు నిలిచిపోతుంది. దీంతో ఆర్జీ–1 లక్ష్యం పూర్తికాదు. ఈ తరుణంలో జీడీకే 5వ గనిని 2019 నవంబర్ నాటికల్లా ప్రారంభిస్తే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని పూర్తిచేసే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉండగా ప్రస్తుతం సింగరేణి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 66.06 మిలియన్ టన్నులుండగా.. 2022 నాటికి 85 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించేందుకు యాజమాన్యం ముందుకెళుతోంది. ఈ తరుణంలో ఆర్జీ–1 ఏరియాకు కూడా ఎక్కువగానే లక్ష్యాన్ని నిర్ణయించవచ్చు. దానిని జీడీకే 5వ ఓపెన్‌కాస్ట్ ద్వారా సాధించేందుకు యాజమాన్యం ఏర్పాట్లు చేసుకుంటోంది.

దారులు, కాలువల మళ్లింపు

సింగరేణి ఆర్జీ–1 ఏరియాలో జీడీకే 5వ గని ఏర్పాటు చేసే క్రమంలో గని పరిసర ప్రాంతాల గుండా వెళ్లేదారులు, కాలువలను మళ్లించనున్నారు. గోదావరిఖని ఫైవింక్లయిన్ ముందు నుంచి జీడీకే 11వ గనికి, మంథని, భూపాలపల్లికి వెళ్లే రహదారిని మూసివేసి జీడీకే 2ఏ గని పక్కనుంచి జనగామ, సుందిళ్ల చెరువుల మీదుగా ముస్త్యాల, సింగిరెడ్డిపల్లి వరకు రహదారులను నిర్మించనున్నారు. సింగిరెడ్డిపల్లికి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి జీడీకే 11వ గని, యైటింక్లయిన్‌కాలనీ, సెంటినరీకాలనీ, మంథనికి వెళ్లే వీలుంటుంది. విఠల్‌నగర్, తిలక్‌నగర్, ఫైవింక్లయిన్ ఏరియా, జవహర్‌నగర్, తదితర ప్రాంతాల నుంచి వచ్చే వరదకాలువను జీడీకే 2ఏ మోరీవద్ద నుంచి వచ్చే మరో కాలువ సమీపంలో అనుసంధానం చేయనున్నారు. అక్కడి నుంచి కాలువ నీటిని సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ) ద్వారా శుద్ధిచేసి జనగామ చెరువులోకి వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

గోదావరిఖని(రామగుండం): రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. మార్కండేయకాలనీలోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో సీఐగా పదోన్నతి పొందిన శ్రీనివాసరావును పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో నాయకులు వేముల రాంమ్మూర్తి, కొలిపాక సత్తయ్య, ఆడె సదానందం, బూర్ల ధనుంజయ్, బంక రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అడ్రియాల గనిలో ఉత్పత్తిపై డైరెక్టర్ల సమీక్ష


సమావేశం నిర్వహిస్తున్న డైరెక్టర్లు

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): అడ్రియాల ప్రాజెక్టు గనిలో ఏర్పడిన సాంకేతిక లోపాన్ని సరిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం ఏఎల్‌పీ కార్యాలయంలో డైరెక్టర్లు భాస్కర్‌రావు, చంద్రశేఖర్ జీఎం వీరారెడ్డితో సమావేశమయ్యారు. ప్రాజెక్టులోని లాంగ్‌వాల్ యంత్రం సజావుగా నడిచేందుకు ఏర్పాటుచేసిన హైడ్రాలిక్ జాక్‌లు రెండింటిని మరమ్మతు చేసేందుకు పరిస్థితులను సమీక్షించారు. హైడ్రాలిక్ జాక్ మరమ్మతుల కోసం అవసరమైయ్యే స్పేర్‌పార్ట్స్‌ను వెంటనే అందించాలని జెన్‌కో ఎండీతో మాట్లాడారు. దీంతో పాటు సాంకేతిక నిపుణులు కూడా సహకరించాలన్నారు. సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించే దిశగా పనులు పూర్తిచేయాలని సూచించారు. పాడైన హైడ్రాలిక్ జాక్స్‌కు మరమ్మతులు గనిలోనే నిర్వహించాలా? లేక బయటకు వచ్చి చేయాలా అనే విషయంపై చర్చించారు.

ఏఎస్సైలుగా హెడ్ కానిస్టేబుళ్లకు పదోన్నతి


ఏఎస్సైలకు పదోన్నతి చిహ్నాలను ధరింపజేస్తున్న సీపీ దుగ్గల్

గోదావరిఖని(రామగుండం): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్‌కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న రవీందర్, అంజయ్యస్వామి ఏఎస్సైలుగా పదోన్నతి పొందారు. గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వారికి సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ పదోన్నతి చిహ్నాలు ధరింపజేసి అభినందించారు. అనంతరం సీపీని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు తూముల అశోక్‌రావు, అధ్యక్షుడు గోలి రమణారెడ్డి, భిక్షపతి, తోట వేణు, పెంట రాజేశ్, ఎం.సారయ్య పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన

పాలకుర్తి: మండలంలోని కన్నాల బోడగుట్టపల్లిలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామానికి చెందిన సింగిల్‌విండో చైర్మన్ మల్క రామస్వామి తండ్రి నారాయణ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా, కుటుంబ సభ్యులు నేత్రదానం చేశారు. ప్రతి ఒక్కరూ అవయవదానంపై అవగాహన కలిగి ఉండాలని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రావణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా నారాయణ కుటుంబీకులకు అభినందన పత్రాన్ని మంథని ఎమ్మెల్యే పుట్ట మధు అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు లింగమూర్తి, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి రూ.15 లక్షలగ్రాంట్ అందజేత



గోదావరిఖని(రామగుండం): సింగరేణి సంస్థ రామగుండం ఏరియా–1 పరిధిలోని జీడీకే–11వ గనిలో ఫిట్టర్‌గా పనిచేసి ఇటీవల మృతిచెందిన వెనగంటి రామకృష్ణయ్య కుటుంబానికి రూ.15.37 లక్షల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును జీఎం వి.విజయపాల్‌రెడ్డి అందించారు. గురువారం గనిపై యాజమాన్యం నుంచి రూ.7.68 లక్షలు, ఉద్యోగుల నుంచి వచ్చిన రూ.7.68 లక్షలు మొత్తం రూ.15.37 లక్షల చెక్కును మ్యాచింగ్ గ్రాంట్ కింద అందించినట్లు జీఎం తెలిపారు. కార్యక్రమంలో జీడీకే–5,11వ గనుల గ్రూప్ ఏజెంట్ మనోహర్, మేనేజర్ బూర రవీందర్, ఇన్‌చార్జి డీజీఎం పర్సనల్ గంగాధర్, నాయకులు తిరుపతి, సంక్షేమాధికారి సారంగపాణి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

గోదావరిఖని(రామగుండం): సింగరేణి సేవాసమితి రామగుండం ఏరియా–1 ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు సామాజిక బాధ్యత, స్వయం ఉపాధి కల్పనలో భాగంగా జీవనోపాధి కల్పించేందుకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్జీ–1 పర్సనల్ డీజీఎం బి.హనుమంతరావు తెలిపారు. మార్కండేయకాలనీలోని పేస్ క ంప్యూటర్స్, భాను మల్టీమీడియాలో డీటీపీ, మల్టీమీడియాలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 8లోగా జీఎం కార్యాలయంలోని సింగరేణి సేవా సమితిలో దరఖాస్తులు అందించాలని ఆయన సూచించారు.

ఎటూ తేలని ఆలయ భూముల వివాదం

- వివాదానికి ఎండోమెంట్ అధికారుల ఉదాసీనత
- కొనసాగనున్న రిలే నిరాహార దీక్షలు


తహసీల్దార్ ఎదుట భూవివాదంపై సమాలోచనలు

రామగుండం: అంతర్గాం మండలంలోని రాయదండి గ్రామ చిలుకల రామేశ్వరాలయ భూవివాదంపై గ్రామస్తులు రెండు రోజులుగా రిలేదీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. గురువారం అంతర్గాం తహసీల్దార్ పుప్పాల హన్మంతరావు దీక్షా శిబిరం వద్దకు వెళ్లి ఇరువర్గాలను సాయంత్రం కార్యాలయంలో చర్చలకు ఆహ్వానించారు. రాయదండి గ్రామస్తులు ఆలయ భూములను కబ్జాదారుల నుంచి పరిరక్షించాలని తహసీల్దార్‌ను కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పూజారులను సైతం పిలిపించి వివరాలు సేకరించారు. సదరు భూములకు సంబంధించి పహాణీ రికార్డులను పరిశీలించగా 1970 నుంచి రామేశ్వరాలయ పూజారి అనేపేరుతో కొనసాగుతుండగా 2001–02 నుంచి కమ్మల నారాయణ పేరుతో 11.10 ఎకరాలు, కమ్మల చంద్రశేఖర్ పేరుతో 10.13 ఎకరాలు రికార్డులో పేర్కొని ఉంది. 2001కి ముందు భూములను ప్రస్తుత పూజారుల పేరు మీదకు విరాసత్ చేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. విరాసత్ ఫైల్‌ను పరిశీలిస్తే సరైన కారణాలు తెలుస్తాయన్నారు. ఎండోమెంట్ అధికారుల వద్ద ఆలయానికి చెందిన భూ వివరాలను పరిశీలించిన తర్వాత రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తామన్నారు. ఎండోమెంట్ అధికారులు తమకు అందించే నివేదిక ఆధారంగా భూముల వివరాలను ఆర్డీవోకు నివేదిస్తామని పేర్కొన్నారు. ఆలయ భూములపై వివాదానికి ఎండోమెంట్ అధికారులే కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భూముల వివరాలను తెలపాలని తహసీల్దార్ ఎండోమెంట్ అధికారులను కోరగా శనివారం రికార్డులతో అందుబాటులో ఉంటామని వివరించినట్లు తహసీల్దార్ తెలిపారు. భూవివాదంపై ఎటూ తేలకపోవడంతో భూ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు రిలేదీక్షలు కొనసాగుతాయని గ్రామస్తులు స్పష్టం చేశారు.

చైన్‌మెన్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సర్వే విభాగంలోని చైన్‌మెన్ పోస్టుల కోసం ఆర్జీ–3, ఏపీఏ ఏరియా కార్మికులకు గురువారం పరీక్షలు నిర్వహించారు. కార్మికులకు సర్వేమిషన్‌పై పరీక్షలు పెట్టారు. సర్వే చైన్‌మెన్ రెండు, అసిస్టెంట్ చైన్‌మెన్ 10 ఖాళీలుండగా ఇంటర్వ్యూ, ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో సర్వే అధికారి రవీందర్, పర్సనల్ మేనేజర్ ధన్‌పాల్ శ్రీనివాస్, సీనియర్ పీవో మారుతి పాల్గొన్నారు.

నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2O)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడి లోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి






పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!



వెండితెర



ఎంసీప

శ్రీనివాస్
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30

హలో!

సంగీత
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30)

అయ్యప్ప పడిపూజ



మెట్లపూజ మహోత్సవంలో భక్తులు



పాలాభిషేకం చేస్తున్న గురుస్వామి మురళి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలో అయ్యప్ప స్వామి మెట్ల పూజ గురువారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప మాలధారుల భజనలు, అయ్యప్ప శరణుఘోషతో గ్రామం మారుమోగింది.

సుల్తానాబాద్: మండల కేంద్రం నీరుకుల్ల రోడ్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మెట్ల పూజ చేశారు. గురుస్వామి మురళి, బుచ్చిరెడ్డి, సాయిరి మహేందర్, అంతటి అన్నయ్యగౌడ్, లెక్కల గంగాధర్, టికె తిరుపతి, టి.కె.ప్రభాకర్ పాల్గొన్నారు.

ఈద శంకర్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెద్దంపేట పంచాయతీలోని రాయపేట బొల్లగుట్ట ఎత్తిపోతల పథకం నిర్మాణానికి రూ. 22.18 కోట్లు మంజూరు చేయించిన ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డికి మండల రైతులు, ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీకి గురువారం క్షీరాభిషేకం చేశారు. టపాసులు పేల్చి స్వీట్లు పంచారు. ఎంపీపీ సారయ్య గౌడ్, జెడ్పీటీసీ సదయ్య, సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు బండ మల్లారెడ్డి ,పులి సత్యనారాయణరెడ్డి. అక్కల రవి, వెంకటాచారి, జక్కుల మోహన్, మల్లయ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

‘అత్యాచార దోషులను వదిలిపెట్టం’

సుల్తానాబాద్: మైనర్ బాలికపై అత్యాచారం కేసులో దోషులను వదిలిపెట్టేది లేదని, ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపడ్తామని ఏసీపీ హబీబ్‌ఖాన్ అన్నారు. మండలంలోని కనుకులలో అత్యాచారం జరిగిన ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. సంబంధిత సాక్షులతోపాటు, కుటుంబసభ్యులను విచారించారు. సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సోషల్ మీడియాలో పెట్టడాన్ని సైబర్ క్రైంతోపాటు, పలు సెక్షన్‌లతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సీఐ అడ్లూరి రాములు, ఎస్సై దేవేందర్ ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లిఅర్బన్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు గురువారం విడుదల చేశారు. టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇనుగుర్తి గంగాధర్, గోల్కొండ శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు టీ.రాణి సుజాత, జి. సీతారాములు, ఎండీ. జావీద్, డిక్ పాల్గొన్నారు.

రైతులను దగా చేస్తున్న సర్కార్

- మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు



మాట్లాడుతున్న విజయరమణారావు

పెద్దపల్లిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం రైతులపై సవతి ప్రేమచూపిస్తూ దగా చేస్తుందని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తలాపున గోదావరి ప్రవహిస్తున్న నియోజకవర్గ ప్రజలు తాగు, సాగునీటి కోసం అల్లాడుతున్నారన్నారు. ప్రజలు, రైతులు అవస్థలు పడుతుంటే సిద్దిపేటకు నీళ్లు తరలించుకపోతుంటే స్థానిక టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నారన్నారు. మంత్రి ఈటల రాజేందర్ తన నియోజవర్గం కోసం మానేరు డ్యాంనుంచి నీటిని తరలించుకపోతున్నాడని, స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాత్రం ఎస్సారెస్పీ అధికారులపై ఒత్తిడిచేసి సాగు నీటిని నియోజకవర్గానికి ఎందుకు తీసుకరాలేకపోతున్నాడని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేస్తామని ప్రకటించడంతో రైతులంతా నారు పోసుకుని నీటికోసం ఆశగా ఎదురుచూస్తున్నారనీ డీ83, డీ86 కాల్వల ద్వారా కేవలం మూడు రోజుల పాటు నీటిని వదిలి చేతులు దులపుకోవడం సరికాదన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, నాయకులు భూషనవేని సురేశ్‌గౌడ్, మంథని నర్సింగ్, బండారి సునీల్‌గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, సంపత్‌రావు పాల్గొన్నారు.

త్రీఆర్స్‌పై రాష్ట్ర బృందం తనిఖీ



వివరాలు సేకరిస్తున్న పరిశీలన బృందం

ఎలిగేడు: మండలంలోని ఎలిగేడు ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక, నర్సాపూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలను గురువారం త్రీఆర్స్‌పై రాష్ట్ర బృందం తనిఖీ చేసింది. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో చతుర్విద ప్రక్రియలు ,విద్యార్థులు చదవడం ,రాయడం, నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలతో కూడిన బ్యాగుల బరువును, పరీక్షల నిర్వహణ, మార్కుల జాబితాలను తనిఖీ చేశారు. వివిధ సబ్జెక్టుల్లో విద్యార్థుల విద్యాప్రగతి, విద్యార్థులను తరగతి గదుల్లో చదివించడం, రాయించడం వంటివి ప్రత్యేక్షంగా పరిశీలించారు. రాష్ట్ర పరిశీలిన బృందం సభ్యులు మనోహరచారితోపాటు ఎంఈవో కవిత, స్కూల్‌కాంప్లెక్స్ హెచ్‌ఎం వెంకట్రామ్‌రెడ్డి, సీఆర్పీ లక్ష్మీనారాయణ, ఐఈఆర్పీ సంతోష్ తదితరులు ఉన్నారు.

సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజలు



సమ్మక్క గద్దె వద్ద పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు

గర్రెపల్లి: గర్రెపల్లి గ్రామశివారులో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర స్థలంలోని గద్దెల వద్ద నిర్వాహకులు గురువారం పూజలు నిర్వహించారు. ఈనెల 31 నుంచి జరిగే జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ముఖద్వారానికి రంగులు వేయించడం, విద్యుత్ దీపాల అలంకరణ, పందిర్లు వేయిస్తున్నామని తెలిపారు. సర్పంచ్ పడాల అజయ్, విండో చైర్మన్ కల్లెపల్లి జానీ, సర్పంచ్ పడాల అజయ్, మాజీ సర్పంచులు సత్యనారాయణ, బొల్లం లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం, నాయకులు డీకొండ శ్రీనివాస్, జొన్నకోటి కనకయ్య, జెట్టి లింగయ్య, కన్న అశోక్, చక్రధర్, అల్లం తిరుపతి పాల్గొన్నారు.

Zone Guide

నేటి నుంచి విద్యుత్ అంతరాయం

జూలపల్లి: జూలపల్లి సెక్షన్ పరిధిలో శుక్రవారం నుంచి ఐదు రోజుల పాటు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ఏఈ రవిచందర్ తెలిపారు. 400 కేవీ టవర్ పనులు జరుగుతున్న దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ నిలిపేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

5న విద్యుత్ సమస్యల పరిష్కారవేదిక

జూలపల్లి: ఈనెల 5న జూలపల్లి విద్యుత్ సెక్షన్ ఆఫీసులో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ధర్మారం ఏడీ తిరుపతిరావు తెలిపారు. విద్యుత్ మీటర్‌లో సమస్యలు, విద్యుత్ హెచ్చుతగ్గులు, పేరు మార్పిడి, క్యాటగిరి మార్పు తదితర సమస్యలు పరిష్కరించబడునని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు.

7న మీర్జంపేట సమ్మక్క జాతర వేలం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మీర్జంపేటలో సమ్మక్క సారలమ్మ జాతరలో సరుకులు అమ్ముకోవడానికి ఈనెల 7న వేలం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గూడెపు జనార్ధన్ రెడ్డి తెలిపారు. జాతరలో కొబ్బరి కాయలు, కోళ్లు, బెల్లం, తదితర సరుకులు విక్రయించేందుకు కమిటీ నిర్ణయించిన ధరకు వేలం ఉంటుందని అన్నారు.

12న మండల సర్వసభ్య సమావేశం

ఎలిగేడు: ఎలిగేడు మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 12న ఎంపీపీ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్‌రావు తెలిపారు. సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



నరేంద్రచారిని సన్మానిస్తున్న సంఘ సభ్యులు

పెద్దపల్లిటౌన్: అరుణ్‌సాగర్ అవార్డు అందుకున్న సీనియర్ పాత్రికేయుడు కట్ట నరేంద్రచారిని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పెద్దపల్లిలోని స్వర్ణకార భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నరేంద్రచారిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. సంఘం నాయకులు కందుకూరి పూర్ణాచారి, మడుపు రాంనర్సయ్య, రంగు శ్రీనివాస్, కట్ట చంద్రమౌళి, వెంకటనర్సయ్య, దేవరకొండ రాజు, కట్ట సదానందం, రమేశ్, కట్ట శ్రీనివాస్, వెంకటేశ్ పాల్గొన్నారు.

గ్రామసభల్లో సమస్యలు పరిష్కారం

ఓదెల: భూ రికార్డుల శుద్ధీకరణ గ్రామసభల్లో రైతు సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ జి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గుంపుల, కనగర్తి గ్రామాల్లో గురువారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. దీర్ఘకాలిక సమస్యలు సభల ద్వారా పరిష్కరించబడతాయన్నారు. సర్పంచులు ఉప్పుల సంపత్‌కుమార్, ఆది మధుసూదన్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ టి.వసంతరావు, ఆర్‌ఐలు ఉమాపతి, వెంకట్రాజం, వీఆర్వో పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్, ముప్పిరితోట గ్రామాల్లో గురువారం భూ రికార్డుల ప్రక్షాళన రెండో విడత గ్రామసభలు జరిగాయి. రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తప్పు ఒప్పులను సవరించారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచులు పూరెల్ల వెంకటయ్యగౌడ్, పెద్ది అనిత, ఎంపీటీసీలు పల్లెవరలక్ష్మి, వెంకట్రామ్‌రెడ్డి, ఆర్ఐ అమ్జద్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి

పెద్దపల్లిరూరల్: విద్యార్థులు చదువుతోపాటు సేవాభావాన్ని అలవర్చుకోవాలని సర్పంచ్ మొగుసాల సరోత్తం రెడ్డి అన్నారు. మండలం లోని పెద్దబొంకూర్ జిల్లా పరి ̆ షత్ ఉన్నత పాఠశాలలో గురువారం బాలికల కళాశాల ప్రిన్సి పాల్ చంద్రకళ అధ్యక్షతన జరిగిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడారు. తమ గ్రామం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వారంరోజులుగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నరహరి, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

జూలపల్లి: వడ్కాపూర్‌కు చెందిన అబ్బోజు శంకరయ్య అనే వ్యక్తిపై అదృశ్యమైనట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. గతనెల 10న రాత్రి తన ఇంట్లో అందరు తిని నిద్రపోగా 11న ఉదయం లేచి చూడగా శంకరయ్య కనబడలేదని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. తండ్రి మొండయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

What can you say about their slope?



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1: m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and B (x_2, y_2) are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, B (x_2, y_2) and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $=\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1: m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x,y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\left(\frac{\frac{x}{2}+x+1}{2}\right)=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$



⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\left(\frac{\frac{y+1}{2}+y-3}{2}\right)=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$$

$\Rightarrow p=15-8=7$ ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$$

$$=\frac{1}{2}|0(0-2)+3(2-0)+0(0-0)|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is:

$$=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC

$$\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y)
since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$$

$$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$$

$$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)

'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్,
పెర్కకొండారం. నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
   1) అనెలిడ 2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్ 4) ఆర్థ్రోపొడ
2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
   1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ 3) అనెలిడ 4) పొరిఫెర
3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
   1) గుండ్రటి పురుగులు 2) బద్దె పురుగులు 3) వానపాములు 4) కీటకాలు
4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) హెకెల్ 2) విట్టేకర్ 3) కోప్‌లాండ్ 4) లిన్నియస్
5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
   1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా 3) ఫంజి 4) మొనీరా
6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
   1) ఫంజి 2) మొనీరా 3) ప్రొటిస్టా 4) ప్లాంటే
7. 'ద్వినామీకరణం'లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
   1) ప్రజాతి 2) జాతి 3) ఉపజాతి 4) కుటుంబం
8. 'జాతి' అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) లిన్నియస్ 2) హెకెల్ 3) జాన్‌రే 4) హుకర్
9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
   1) ఆయుర్వేద గుణం 2) పుష్ప లక్షణం 3) ఆవాసం 4) ఏదీకాదు
10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
    1) రాజ్యం 2) వర్గం 3) కుటుంబం 4) రంగం
11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
    1) ప్రొటిస్టా 2) ఫంజి 3) మొనీరా 4) ప్లాంటే
12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
    1) ప్రొటిస్టా 2) మొనీరా 3) మెటాఫైటా 4) మెటాజోవా
13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
    1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) ఎనిమేలియా
14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
    1) అన్నీ బహుకణ జీవులు
    2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
    3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
    4) పైవన్నీ సరైనవే
15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
    1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ 3) అనెలిడ 4) పొరిఫెరా
16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
    1) ఇఖైనోడర్మట 2) మొలస్కా 3) అనెలిడ 4) ఆర్థ్రోపొడ
17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
    1) అనెలిడ 2) మొలస్కా 3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట
18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
    1) అనెలిడ 2) ఇఖైనోడర్మట 3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ
19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
    1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి 3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి
20. 'ద్వినామీకరణం'ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
    1) 1856 2) 1758 3) 1859 4) 1885
21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
    1) లూయిస్ పాశ్చర్
    2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
    3) ఆచార్య మహేశ్వరి
    4) టి.ఎస్. వెంకట్రామన్
22. 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్' అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
    1) నాగ్‌పూర్ 2) పుణె 3) లక్నో 4) కటక్
23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
    1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్ 3) విలియమ్ హార్వే 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
    1) జంతు భౌగోళిక శాస్త్రం
    2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
    3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ
25. 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ' అని ఎవరిని పేర్కొంటారు?
    1) వెంకట్రామన్ 2) స్వామినాథన్ 3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ
26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
    1) ధనుర్వాతం 2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు 4) టైఫాయిడ్
27. **MMR (Measles, Mumps, and Rubella)** వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
    1) బాక్టీరియల్ 2) వైరల్ 3) 1, 2 4) ఫంగల్
28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
    ఎ) మలేరియా బి) బోదకాలు సి) డెంగ్యూ డి) మెదడువాపు
    1) ఎ, బి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
    1) అతి శీతల 2) అతి ఉష్ణ 3) సాధారణ 4) 1, 2
30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
    1) కలరా బాక్టీరియా 2) క్షయ బాక్టీరియా 3) అల్సర్ బాక్టీరియా 4) ప్లేగు బాక్టీరియా
31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
    1) విల్కిన్‌సన్, మేయర్ 2) ఫ్లోరి, చైన్ 3) హార్వే, ఫలాడే 4) మాల్ఫిజీ, హార్వే
32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
    1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
    2) శరీర ధర్మ శాస్త్రం
    3) అణుజీవ శాస్త్రం
    4) జీవరసాయన శాస్త్రం
33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
    2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
    3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
    4) IARI, IISR
34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    ఎ) NIN(National Institute of Nutrition)
    బి) NIO(National Institute of Oceanography)
    సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
    డి) NIV(National Institute of Virology)
    1) ఎ, డి 2) బి, సి 3) బి, డి 4) ఎ, సి
35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
    1) కుటుంబం 2) ప్రజాతి 3) జాతి 4) తరగతి
36. కింది వాటిలో 'జాతి'కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
    1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
    2) గతిశీలమైంది 3) స్థిరమైంది
    4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం
37. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
    c) ఎల్లాప్రగడ సుబ్బారావు
    d) జోనస్ సాల్క్
    ఆవిష్కరణ
    i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
    iii) పోలియో వ్యాక్సిన్
    iv) మశూచి వ్యాక్సిన్
    1) a-ii, b-iii, c-iv, d-i
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
38. కేంద్రకాన్ని 'సైటో బ్లాస్ట్' అంటారని ఊహించిన వారెవరు?
    1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్ 3) గాల్జీ 4) అరిస్టాటిల్
39. 'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?
    1) నెమేమియా గ్రూ 2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్ 4) స్టీఫెన్ హేల్స్
40. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) సర్ రొనాల్డ్ రాస్
    b) వాట్సన్, క్రిక్
    c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
    d) హరగోవింద్ ఖొరానా
    నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
    i) 1902 ii) 1968
    iii) 1945 iv) 1962
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
41. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) డార్విన్
    b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
    d) రుడాల్ఫ్ విర్చోవ్
    గ్రంథం
    i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
    ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
    iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
    iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-ii, b-iii, c-iv, d-i
    4) a-iii, b-ii, c-i, d-iv
42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
    1) కేన్సర్ 2) టైఫాయిడ్ 3) పోలియో 4) డెంగ్యూ
43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
    1) ఇంధనాలు 2) ఎముకలు 3) పాదముద్రలు 4) శిలాజాలు
44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
    1) పంచానన్ మహేశ్వరి
    2) టి.ఎస్. వెంకట్రామన్
    3) బీర్బల్ సహానీ
    4) ఎం.ఎస్. స్వామినాథన్
45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
    1) రుడాల్ఫ్ విర్చోవ్
    2) థియోడర్ ష్వాన్
    3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్
46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం **HCl** లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
    1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ప్లాంటె 4) ఫంజి
47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
    1) మమ్మేలియా 2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా 4) నెమటోడ
48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
    1) సర్ రోనాల్డ్ రాస్
    2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
    4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
49. 'మున్‌జెల్లి' ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
    1) పొరిఫెర 2) టినోఫొర 3) ఇఖైనోడర్మట 4) నెమటోడ
50. 'స్లైమ్‌మోల్డ్స్' ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
    1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



ఇంకెన్నాళ్లకు కమిటీ..?

- పదవుల కోసం ఎదురుచూస్తున్న టీబీజీకేఎస్ శ్రేణులు
- ఎన్నికలు జరిగి మూడు నెలలు గడిచినా నాయకత్వాన్ని ప్రకటించని వైనం
- నియామకం కోసం సీఎం ఇంటెలిజెన్స్, విజిలెన్స్ నివేదికలు తెప్పించుకున్నారని ప్రచారం

రామకృష్ణాపూర్(మంచిర్యాల జిల్లా): సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు మూడు నెలలు గడిచాయి. ఇంకా టీబీజీకేఎస్ కమిటీని నియమించలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవల టీబీజీకేఎస్ బాధ్యులను హైదరాబాద్‌కు పిలిపించారు. దీంతో నాయకత్వం ఖరారైనట్టేనని అందరూ భావించారు. కానీ రాష్ట్ర రాజధానిలో పది రోజులు పడిగాపులు కాసిన టీబీజీకేఎస్ నాయకులను సీఎం కలువలేదు. దీంతో నిరాశతో ఇంటిబాట పట్టారు. గత నెలలో తెలుగు మహాసభల కారణంగా సీఎం కలువలేకపోతున్నారని, సభల అనంతరం కలుస్తారని కొందరు నాయకులు పేర్కొన్నారు. మహాసభలు ముగిసి పదిహేను రోజులు గడిచాయి. కానీ ఇంకా అధినేత నుంచి పిలుపు రావడంలేదు. దీంతో టీబీజీకేఎస్ శ్రేణుల్లో ఒకింత అసహనం కలుగుతోంది.



కమిటీలో కొత్త వారికి అవకాశం...?

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నూతన కమిటీలో కొత్త వారికి స్థానం కల్పించే సూచనలు ఉన్నాయని సీనియర్ నేతలు చెబుతున్నారు. రాష్ట్ర కమిటీలో పెద్దగా మార్పులు ఉండకపోయిన ఏరియా ఉపాధ్యక్ష పదవుల్లో భారీ మార్పులు ఉంటాయని అంటున్నారు. ఎమ్మెల్సీ పదవిలో ఉన్న వెంకట్రావ్ టీఆర్ఎస్‌లో చేరడంతో ఆయనకు యూనియన్ అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టారు. ఇతర కీలక నేతలు కెంగర్ల మల్లయ్య, రాజిరెడ్డిలను మార్చే పరిస్థితులు కనిపించడం లేదని తెలుస్తోంది. కీలకమైన వీరిని పక్కన పెడితే ప్రత్యామ్నాయ నేతలెవరూ లేరు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కమిటీలోని ప్రధాన నాయకుల్ని గాకుండా ఏరియా ఉపాధ్యక్షులనే మార్చే యోచనలో అధినేత ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు ముందు చోటు చేసుకున్న పరిణామాలు, నాయకుల మధ్య పొడసూపిన విబేధాల కారణంగా ఏరియా ఉపాధ్యక్షుల ఎంపికను ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నట్లు సమాచారం. ఉపాధ్యక్ష పదవుల్లో కొత్త తరానికి అంటే యువకులకు ప్రాధాన్యత ఇచ్చే సూచనలు ఉన్నాయని అంటున్నారు.

రాజకీయ కారణాలు కూడా..?

మాజీ ఎంపీ జి.వివేక్ తన అనుచర వర్గానికి టీబీజీకేఎస్‌లో పెద్దపీట వేసేందుకు యత్నిస్తున్నారని తెలుస్తోంది. సముచిత స్థానాలు లభించేలా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఎంపీ బాల్క సుమన్ కూడా అదే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో శ్రీరాంపూర్ ఏరియాలో బాల్క సుమన్, రామగుండంలో వివేక్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి టీబీజీకేఎస్ విజయానికి కృషి చేశారు. ఈ క్రమంలోనే తమ అనుచరులకు పదవులు ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ఇటీవల ఇతర యూనియన్ల నుంచి టీబీజీకేఎస్‌లో చేరిన వారికి సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం భావిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాల క్రమంలోనే పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీ జాప్యం జరుగుతోందని యూనియన్ నేతలు పేర్కొంటున్నారు.

మందమర్రి నుంచి ఫిర్యాదు...

టీబీజీకేఎస్ సంస్థలోని 9 ఏరియాల్లో గెలవగా, మందమర్రి, భూపాలపల్లిలో మాత్రం ఓడిపోయింది. దీనిపై కొందరు నాయకులు సీఎంకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. మొన్నటి వరకు ఉపాధ్యక్షులుగా ఉన్న నాయకుడితో పాటు గతంలో ఈ పదవికి పోటీ పడిన పార్టీ నాయకుడి పరస్పర విభేదాల వల్లే యూనియన్ ఓటమికి దారితీసిందన్నది ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఏదేమైనా టీబీజీకేఎస్ కమిటీ నియామకంలో జాప్యం చేయకుండా సీఎం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఇంటెలిజెన్స్, విజిలెన్స్ నివేదికల ఆధారంగా..

టీబీజీకేఎస్ కమిటీ కూర్పు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే ఇంటెలిజెన్స్, విజిలెన్స్ శాఖల నివేదికలు తెప్పించుకున్నట్లు సమాచారం. ఎన్నికల నాటి నుంచి ఇప్పటి వరకు అన్ని ఏరియాల్లో ఉన్న వాస్తవ పరిస్థితిని నివేదికల ఆధారంగా పరిగణనలోకి తీసుకుంటారని సీనియర్లు చెబుతున్నారు. పైరవీలు చేసే నాయకులు, పనుల కోసం కార్మికుల నుంచి డబ్బులు తీసుకున్న నేతలపై సీఎం కేసీఆర్ ఆగ్రహంగా ఉన్నవిషయం తెలిసిందే.

లక్ష్యసాధనకు సమష్టిగా సాగాలి

డైరెక్టర్లు భాస్కర్‌రావు, చంద్రశేఖర్



ప్రణాళిక మ్యాప్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్లు

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సింగరేణి డైరెక్టర్లు భాస్కర్‌రావు, చంద్రశేఖర్ సూచించారు. గురువారం ఆర్జీ–2 ఏరియా జీఎం కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాలో ప్రస్తుతం చేరుకున్న లక్ష్యాలు, ఇంకా చేరుకోవాల్సిన లక్ష్యాలను వారు అధికారులతో చర్చించారు. ఆర్థిక సంవత్సరం చివరినాటికి వంద శాతం ఉత్పత్తి సాధించేలా ముందుకు సాగాలన్నారు. ఓసీపీ–3లో నూతనంగా వచ్చిన భారీ యంత్రాల పనితీరు, భూగర్భగనుల్లో ఇటీవల కొనుగోలు చేసిన ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ యంత్రాల పనితీరు తెలుసుకున్నారు. సంస్థలోనే మెగా ఓసీపీగా రూపాంతరం చెందిన ఓసీపీ–3 ప్రాజెక్టులో అదేస్థాయిలో ఉత్పత్తి సాధించాలన్నారు. ఈసమావేశంలో ఆర్జీ–2 జీఎం విజయబాబు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతాం

సాగునీరు ఇవ్వకపోతే పెద్దపల్లిని నిర్బంధిస్తాం

- సీఈకి ఎమ్మెల్యేలంటే లెక్కలేదా..
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి



సుల్తానాబాద్(పెద్దపల్లి): ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే రోజులు ముందున్నాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన బీజేవైఎం జిల్లా పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు సీఎం కేసీఆర్ మభ్య పెట్టేందుకే నీటిని విడుదల చేస్తామని చెప్పి నేడు అనుకున్నంత మేరకు నీటిని విడుదల చేయలేదని అన్నారు. డి–86కు 11 వందల క్యూసెక్కులు, డి–83కి 21 వందల క్యూసెక్కుల నీటిని వదిలితేనే చివరి భూములకు నీరు అందుతాయని అన్నారు. అవగాహన లేని అధికారులు, ప్రజాప్రతినిధులతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. మొదటి విడత నీటివిడుదల 600 క్యూసెక్కులు వస్తే సుల్తానాబాదే దాటలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం మాట ఇచ్చిన మాదిరిగ ఎల్ఎండీ పైన నాలుగు లక్షల ఎకరాలకు, కింద 1.50 లక్షల ఎకరాలకు అన్నమాదిరిగా నీటిని విడుదల చేయాలని సూచించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నాలుగు జిల్లాలకు స్థిరీకరణ చేయకుండానే ప్రభుత్వం హామీలు ఇస్తూ రైతులను సాగుచేసిన వాటిని ఎండిపోయేలా చేస్తుందన్నారు. ఎస్సారెస్పీ సీఈ శంకర్‌ను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నీటి గురించి అడిగేందుకు వెళ్తే సమాధానం చెప్పకుండా దాటవేయడం జవాబుదారితనం కాదన్నారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఇంటింటికీ ఒక ఉద్యోగం ఇస్తామని చెప్పి నేడు మాట మార్చారని అన్నారు. 14 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉండగా ఐదు రాష్ట్రాల్లో మిత్ర పక్షాలు అధికారాల్లో ఉన్నాయని 2019లో తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మొన్న జరిగిన సర్వేలో పీఎం నరేంద్రమోడికి తెలంగాణలో 87 శాతం అనుకూలంగా రావడమే నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేయాల్సిన బాధ్యత బీజేవైఎం కార్యకర్తలకు ఉందన్నారు. ఉచితంగా గ్యాస్ పంపిణీ కార్యక్రమం త్వరలో కేంద్రప్రభుత్వం ఉజ్వల పథకం పేరున అమలు చేస్తుందని బీపీఎల్ కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోట రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మీస అర్జున్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆదికేశవరావు, అశోక్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె సంజీవరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్కం సునీల్‌రావు, నాయకులు రంజిత్ రెడ్డి, పిట్టల రమేశ్, సుమన్, సంపత్, అజయ్, కిరణ్, వెంకటేశ్, సదానందం, శైలేందర్, సతీష్ ఉన్నారు.

ఇల్లెందు సీహెచ్‌పీకి రూ. లక్ష ప్రోత్సాహకం

ఇల్లెందుఅర్బన్(భద్రాద్రి కొత్తగూడెం): సింగరేణి ఇల్లెందు ఏరియా సీహెచ్‌పీ వార్ఫ్‌లోడింగ్ కార్మికులు డిసెంబర్ నెలలో 100 రేక్‌ల బొగ్గును రవాణా చేసి సింగరేణి చరిత్రలోనే రికార్డు సృష్టించారు. సుమారు 4 లక్షలకు పైగా టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా రవాణా చేశారు. సీహెచ్‌పీ కార్మికుల కష్టాన్ని గుర్తించిన సంస్థ సీఎండీ శ్రీధర్ సీహెచ్‌పీ కార్మికులకు రూ.లక్ష నగదు ప్రోత్సాహాన్ని ప్రకటించారు. ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ, ఎస్వోటుజీఎం మల్లెల సుబ్బారావు, సీహెచ్‌పీ డీజీఎం క్రిష్టఫర్, క్వాలిటీ అధికారి పాషా కార్మికులను అభినందించారు.

సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్‌కు సన్మానం

గోదావరిఖని(రామగుండం): రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్‌ను రామగుండం జెడ్పీటీసీ, ఉమ్మడి జిల్లా పరిషత్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, సావిత్రిబాయి పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత కందుల సంధ్యారాణి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. సీపీకి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి స్వీట్లు పంచారు.

సీపీని కలిసిన టాస్క్‌ఫోర్స్ సీఐ సాగర్

రామగుండం కమిషనరేట్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.సాగర్ బుధవారం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



మోడల్ ఠాణా నిర్మాణాన్ని ఆపాలి

- హైకోర్టులో జనగామ వాసి అశోక్‌కుమార్ రిట్‌పిటిషన్
- నోటీసులు జారీచేసిన హైకోర్టు న్యాయమూర్తి



మోడల్ పోలీస్‌స్టేషన్ నిర్మించే ప్రాంతం

గోదావరిఖని(రామగుండం): గోదావరిఖనిలో తనకు సంబంధించిన సర్వేనంబర్ 686/ఏ, 687లో గల భూమిలో గతంలోనే గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నిర్మించారని, ప్రస్తుతం కూడా అదే ప్రాంతంలో నూతనంగా మోడల్, హైటెక్ పోలీస్‌స్టేషన్ నిర్మాణాన్ని చేపడుతున్నారని.. దానిని వెంటనే నిలిపేయాలని రామగుండం మండలం జనగామ గ్రామానికి చెందిన రుద్రభట్ల అశోక్‌కుమార్ హైకోర్టులో నంబర్ 44854/2017 ద్వారా రిట్‌పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూశుద్ధీకరణ కార్యక్రమంలో సర్వే నంబర్ 686/ఏ, 687 లోని సుమారు 10 ఎకరాల 28 గుంటల తనభూమిని సర్వేచేసి హద్దులు ఏర్పాటు చేయాలని, అప్పటిదాకా నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని తన న్యాయవాది పీవీ నాగమణి ద్వారా కోరారు. ఈ విషయంపై గురువారం విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎస్ రాంచందర్‌రావు డీజీపీకి, రామగుండం పోలీస్ కమిషనర్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, పెద్దపల్లి ఆర్డీవో, రామగుండం తహసీల్దార్, గోదావరిఖని వన్‌టౌన్ సీఐ, సింగరేణి సీఎండీకి నోటీసులు జారీచేశారు. తిరిగి జనవరి 18న ఈ విషయమై అత్యవసర విచారణ చేపట్టనున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు. కేసులో మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన ఉమ్మడి హైకోర్టు న్యాయవాది పీవీ నాగమణి తన వాదనను కోర్టు ముందు బలంగా వినిపించారు. ఇదిలా ఉండగా పోలీస్‌హౌసింగ్‌బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ చేసిన ప్రతిపాదనతో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మోడల్ పోలీస్‌స్టేషన్ నిర్మాణాన్ని గోదావరిఖనిలో నిర్మించేందుకు నిర్ణయించారు. ఈ క్రమంలో 2017 సెప్టెంబర్ 27న డీజీపీ అనురాగ్‌శర్మ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. సింగరేణి యాజమాన్యం కూడా ఈ భవన నిర్మాణం కోసం సుమారు రూ.3 కోట్లు కేటాయించింది. ఈ క్రమంలో మోడల్ పోలీస్‌స్టేషన్ నిర్మాణం విషయంలో నిలుపుదల చేయాలని హైకోర్టు నోటీసులు జారీచేయడం చర్చనీయాంశమైంది.

శాతవాహన యూనివర్సిటీని తీర్చిదిద్దుతాం

ఎస్‌యూ వీసీ చిరంజీవులు



భవనాన్ని ప్రారంభిస్తున్న వీసీ చిరంజీవులు, మేయర్ లక్ష్మీనారాయణ

గోదావరిఖనిటౌన్(రామగుండం): శాతవాహన యూనివర్సిటీని పూర్తిస్థాయి సౌకర్యాలతో ముందుకు తీసుకెళ్తామని శాతవాహన యూనివర్సిటీ వీసీ కె.చిరంజీవులు అన్నారు. యూనివర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలలో మరిన్ని కోర్సులు, విద్యార్థులు ఉండేందుకు అనువుగా తీర్చిదిద్దుతామని అన్నారు. గోదావరిఖని శారదనగర్‌లోని ప్రభుత్వ శాతవాహన యూనివర్సిటీలో పీజీ కళాశాలలో ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో నూతనంగా నిర్మించిన డిపార్ట్ మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ భవనాన్ని నగర మేయర్ కొంకటి లక్ష్మీనారాయణతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. భవిష్యత్‌లో మరిన్ని కోర్సులు వచ్చేలా చొరవ తీసుకుంటానని తెలిపారు. సింగరేణి, ఇతర సంస్థల సహకారంతో విద్యార్థులకు పూర్తిస్థాయి విద్యాభ్యాసాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు. కళాశాలలో నిర్వహిస్తున్న కోర్సులు, సౌకర్యాలు, ఇతర అంశాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాల అభివృద్ధి కోసం మేయర్ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి, భరత్, మనోహర్, హరికాంత్, ఎన్టీపీసీ సీఎస్ఆర్ అధికారి రఫీనత్ ఇస్లాం, విఠల్, కార్పొరేటర్ వడ్లూరి రవి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేశ్, అధ్యాపకులు ఈశ్వరి, రవి, సౌజన్య, ప్రసాద్, అజేయ్, వాణిశ్రీ, సావిత్రి, సల్మా, అజేయ్ తదితరులు పాల్గొన్నారు.

వీసీకి వినతులు..

కళాశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ టైంస్కేల్ ఎంప్లాయీస్ వైస్ చాన్స్లర్‌కు వినతి పత్రం అందించారు. ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. వేతన సవరణ చేయాలన్నారు. 20 సంవత్సరాలుగా కేవలం రూ. 7500 వేతనంతో విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మిగతా యూనివర్సిటీలా మాదిరి రిటైర్‌మెంట్ బెనిఫిట్ అందించాలని కోరారు. శ్రమ దోపిడీకి గురవుతున్నామని.. ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగులు జయశంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల కడుపు నింపండి

రామగుండం సీపీ దుగ్గల్



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న సీపీ విక్రం జిత్ దుగ్గల్

గోదావరిఖనిటౌన్(రామగుండం): నిరుపేదల కడుపు నింపడం కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రామగుండం పోలీస్ కమిషనర్ విక్రంజిత్ దుగ్గల్ కోరారు. అచేతన స్థితిలో ఉన్న ప్రజల కడుపు నింపేందుకు తెలంగాణ వెలుగు సామాజిక సాంస్కృతిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న తలా పిడికెడు బియ్యం అందించే కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను గురువారం ఆయన విడుదల చేశారు. తలా పిడికెడు బియ్యం కార్యక్రమాన్ని అన్నివర్గాలు ఆదరించాలని కోరారు. తినేందుకు తిండి లేని వారికి భోజనం అందించేందుకు సులువుగా తలా పిడికెడు కార్యక్రమాన్ని చేపట్టారని, దీనికోసం తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ వెలుగు అధ్యక్షుడు గడ్డం శ్యాంకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జెట్టి రాము, సంస్థ సలహాదారులు దయానంద్‌గాంధీ, నాయకులు గడ్డం మల్లేశ్, ముప్పు యాదగిరి, శ్రీనివాస్, రవీందర్‌రావు, వెంకట్, ప్రవీణ్, హఫీజ్ పాల్గొన్నారు.

‘ఆధార్’తోనే ఎరువుల అమ్మకాలు

- జిల్లాలో 981 మెట్రిక్ టన్నుల ఎరువుల విక్రయం

పెద్దపల్లిరూరల్: ఎరువుల క్రయ, విక్రయాలు ఈనెల ఒకటి నుంచి ఈ–పాస్ యంత్రాల ద్వారా ప్రారంభమయ్యాయి. జిల్లాలో గురువారం వరకు 8,448 మంది రైతులకు 981 మెట్రిక్ టన్నుల ఎరువులు విక్రయించారు. యూరియా 307 మెట్రిక్‌టన్నులు, డీఏపీ 99, కాంప్లెక్సు 575 మెట్రిక్‌టన్నులు అమ్మకాలు జరిగాయి. డీలర్లందరికీ 286 యంత్రాలు అందించగా ఐదారుగురు మినహా వ్యాపారులంతా విక్రయాలు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీ ఎరువులను నియంత్రించేందుకు వీలుగా కేంద్రప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ప్రతి డీలరు వద్ద ఈ–పాస్ యంత్రాలను అందుబాటులో ఉంచి ఆధార్ కార్డు వెంట తెచ్చిన రైతుకే ఎరువులు అందించేలా ఏర్పాట్లు చేశారు. ఆధార్ కార్డు లేకుండా వచ్చే రైతులకు ఈ ఏడాది నుంచి అమల్లోకి వచ్చిన విధానంపై డీలర్లు వివరిస్తున్నారు. ఆధార్‌కార్డు ఉంటేనే ఎరువులు అందుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అవగాహన కల్పిస్తున్నామని ఓ వ్యాపారి తెలిపారు. బయోమెట్రిక్ పద్ధతిన అమ్మకాలు జరిగిన వెంటనే నిల్వల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదవుతున్నాయని పేర్కొంటున్నారు.

ఉత్తమ ర్యాంక్ సాధనకు సహకరించండి

- మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

కోల్‌సిటీ(రామగుండం): స్వచ్ఛ సర్వేక్షన్–2018లో రామగుండం నగరపాలక సంస్థ ఉత్తమ ర్యాంక్ సాధించడానికి ప్రజలు సహకరించాలని నగరపాలక కమిషనర్ బి.శ్రీనివాసరావు కోరారు. స్థానిక 35వ డివిజన్‌లో గురువారం తడి, పొడి చెత్తపై ప్రజలకు కమిషనర్ అవగాహన కల్పించారు. పొడి చెత్తను కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బల్దియా రిక్షా కార్మికులకు కిలోకు రూ.2 చొప్పున పొడి చెత్తను విక్రయించుకోవచ్చన్నారు. ఇంటింటికీ పంపిణీ చేసిన తడి, పొడి చెత్తల డబ్బాలలో వేర్వేరుగా తడి, పొడి చెత్తను వేయాలని కోరారు. డివిజన్ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్, కో–ఆప్షన్ సభ్యుడు చెరుకు బుచ్చిరెడ్డి, డీఈ సుదరన్, ఏఈ రమాదేవి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ పవన్‌కుమార్, సూపర్‌వైజర్లు సారయ్య, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉద్యోగుల సభను విజయవంతం చేయాలి

పెద్దపల్లిటౌన్: ఈనెల 17న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం 10వ వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు మాదాసు సందీప్ పటేల్ పిలుపునిచ్చారు. ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసంఘటిత రంగా కార్మికుల, ఆర్థిక, సామాజిక పరిస్థితి, దుర్భరంగా మారిందన్నారు. పీఎఫ్, ఆరోగ్యబీమా, సెలవు, పెన్షన్, బోనస్, ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమటిపల్లి రాజేందర్, జిల్లా కార్యదర్శులు కొట్టె శంకర్, ఆర్శనపు సతీష్, కొండేటి రాజయ్య, రాపెల్లి రాజ్‌కుమార్, మొలుమూరి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.





యైటింక్లయిన్‌కాలనీ: ప్రమాదకరంగా వాటర్ ట్యాంక్ చౌరస్తా రోడ్డు అనే శీర్షిక ఈనెల 2న ప్రచురించగా సింగరేణి అధికారులు స్పందించారు. రోడ్డుకిరుపక్కల సైడ్‌బర్మ్ లేక ప్రమాదకరంగా మారిన ప్రాంతంలో మట్టి పోయిస్తున్నారు. సింగరేణి సివిల్ అధికారులు, ఆర్జీ–2 జీఎం విజయబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010201669

న్యూస్ బాక్స్

కుందనపల్లిలో వైద్యశిబిరం

రామగుండం: అంతర్గాం మండలంలోని కుందనపల్లిలో గురువారం ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో 81 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సర్పంచ్ మేకల సరస్వతి, సీఎస్ఆర్ ప్రతినిధులు జీవన్‌రాజ్, విఠల్‌కుమార్, డాక్టర్ విక్రాంత్ తదితరులున్నారు.

ఎల్కలపల్లిలో రెవెన్యూ సదస్సు

జ్యోతినగర్: పాలకుర్తి మండలంలోని ఎల్కలపల్లిలో రెవెన్యూసదస్సు నిర్వహించారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పల్లె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సదస్సులో పాలకుర్తి తహసీల్దార్ వేణుగోపాల్ పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఇటీవల జరిగిన రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణలో రైతులు అందించిన దరఖాస్తుల్లోని వివరాలను చదివి వినిపించారు. సరిచేసిన దరఖాస్తులను రైతులకు తెలిపారు. సదస్సులో వీఆర్వో మల్లేశం, బాపు, శంకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గొర్రె కాపరుల సంఘం అధ్యక్షుడు ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

'సంఘ్‌పరివార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి'

గోదావరిఖనిటౌన్: బీమాకోరెగావ్‌లో అల్లర్లు సృష్టించి దళితులపై దాడులు చేస్తున్న సంఘ్‌పరివార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు అధికార ప్రతినిధి వెల్తురు సదానందం, గాంధీనగర్‌లో మాల మహానాడు కార్పొరేషన్ ఏరియా అధ్యక్షుడు నారమల్ల భూమయ్య డిమాండ్ చేశారు. నాయకులు కలవల మొగిళి, గడ్డం నారాయణ, భైరం శంకర్, సుద్దాల పంచశీల, బడికెల రవి, గోషిక వెంకటస్వామి, పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 35వ డివిజన్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను గురువారం నగర మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ పరిశీలించారు. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.60 లక్షల్లోనుంచి రూ.20 లక్షలతో హనుమాన్ ఆలయం నుంచి రైల్వేట్రాక్ వరకు సీసీరోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనులను గడువులోగా నాణ్యతతో పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్, కో–ఆప్షన్ సభ్యుడు బుచ్చిరెడ్డి, డీఈ సుచరన్, తదితరలున్నారు.

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన కూరగాయాల మార్కెట్ ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. కార్పొరేషన్ కార్యాలయం నుంచి ఫైవింక్లయిన్ చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులల్లో భాగంగా, అధికారులు మార్కెట్ ముందు ఓపెన్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టారు. మిగితా చోట్ల పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్... మార్కెట్‌కు వెళ్లే ప్రధానదారిలో మాత్రం పనులు పూర్తిచేయకుండా వదిలేశాడు. దీంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అయినా అధికారులు స్పందించడం లేదు.



ఇంత నిర్లక్ష్యమా?

ప్రమాదకరంగా మార్కెట్ దారి

- చోద్యం చూస్తున్న బల్దియా అధికారులు
- పూర్తిచేయని ఓపెన్‌నాలా నిర్మాణ పనులు
- ప్రమాదాలకు గురవుతున్న నగర ప్రజలు

పనులు ప్రారంభించని కాంట్రాక్టర్...

మార్కెట్ ప్రధాన ముఖద్వారం ముందు దారికోసం వదిలేసిన ఓపెన్ డ్రెయిన్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని బల్దియా అధికారులు ఆదేశాలు జారీచేసినా... సదరు కాంట్రాక్టర్ స్పందించకపోవడం గమనార్హం. గత్యంతరం లేక సమీపంలోని ఫ్రూట్స్ మా ర్కెట్ వ్యాపారస్తులు వారి దుకాణాల ముందు స్వచ్ఛ ందంగా డబ్బులు వెచ్చించి నిర్మాణాలు చేపట్టారు.

వీడని అధికారుల నిర్లక్ష్యం...

నిత్యం వేలాది మంది వచ్చివెళ్లే కూరగాయల మార్కెట్ ప్రధాన దారి మార్గం ప్రమాదకరంగా మారిందని తెలిసినా... బల్దియా అధికారులు నిర్లక్ష్యం వీడడం లేదు. ఇప్పటికే ఎంతోమంది ఈ దారి గుండా నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు గోయ్యిలో పడిపోయిన సందర్భాలున్నాయి. అధికారులకు ఫిర్యాదుచేసినా స్పందించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వ్యాపారస్తులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అధికారులేమంటున్నారంటే...

నిర్లక్ష్యంగా వదిలేసిన ఓపెన్ డ్రెయిన్‌పై బల్దియా కమిషనర్ బి.శ్రీనివాస్‌తో పాటు ఈఈ మహేందర్‌ను వివరణ కోరగా, రెండు రోజుల్లో కాంట్రాక్టర్ ద్వారా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఓపెన్ డ్రెయిన్ నిర్మించి, దానిపై స్లాబ్‌ను నిర్మించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించినట్లు ఈఈ వెల్లడించారు.

డబ్బులు పెట్టి నిర్మించుకున్నాం



మా పండ్ల వ్యాపారానికి ఓపెన్ డ్రెయిన్ నిర్మాణ పనులు నిలిచిపోవడం మాకు సమస్యగా మారింది. మేమే స్వచ్ఛందంగా డబ్బులు పెట్టి నిర్మాణాలు చేపట్టుకున్నాం. మా షాపు ముందు రూ.18వేలు ఖర్చుపెట్టి ఓపెన్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టాం. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కాంట్రాక్టర్ తోపాటు అధికారులకు చాలాసార్లు చెప్పాం. ఇప్పటికైనా వెంటనే పనులు పూర్తి చేయాలి.

– సపోట సమ్మయ్య, వ్యాపారి

పట్టించుకోవడం లేదు



ప్రమాదకరంగా మారిన మార్కెట్ దారిపై స్వయంగా కార్పొరేటర్ తోట అనసూర్య ఏఈకి ఫిర్యాదులు చేశారు. వినతి పత్రాలు కూడా ఇచ్చాం. ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్ స్వయంగా వచ్చి పరిశీలించారు. వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. నెల రోజులు గడుస్తున్నా... ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదు. బల్దియా అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ సమస్య తీవ్రమవుతోంది. అధికారులు నిర్లక్ష్యం వీడి ఓపెన్ డ్రెయిన్ నిర్మాణం పూర్తిచేసి దానిపై స్లాబ్ నిర్మించాలి.

– తోట శ్రీనివాస్, స్థానికుడు

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

రామగుండం: పట్టణంలోని తబితా ఆశ్రమంలో గురువారం బొడ్డుపల్లి అశ్వంత్ జన్మదిన వేడుకలను బాలుడి కుటుంబ సభ్యులు ఘనంగా జరిపారు. చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఆశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బొడ్డుపల్లి శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకుడు కోరుకంటి చందర్, కన్నూరి సతీశ్‌కుమార్, శ్రీధర్, హరిప్రసాద్, నర్సింగ్, లున్నారు.

ఆశ్రమానికి 25 కిలోల బియ్యం అందజేత

కోల్‌సిటీ: గోదావరిఖని ఆర్‌సీవోఏ క్లబ్ సమీపంలోని ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలో విద్యానగర్‌కు చెందిన మర్రి ప్రశాంత్, శ్రావణి కుమారుడు మర్రి శాస్రన్ పుట్టిన రోజు వేడుకలు గురువారం జరిపారు. పిల్లల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమానికి 25 కిలోల బియ్యాన్ని అందించారు. ఆశ్రమ నిర్వాహకుడు ఈవీ. లక్ష్మీ, సీహెచ్. కృష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



అశ్వంత్‌ను దీవిస్తున్న టీఆర్ఎస్ నాయకుడు చందర్

ఆశ్రమంలో కత్తి కార్తిక జన్మదిన వేడుకలు

గోదావరిఖని ఆర్‌సీవోఏ క్లబ్ సమీపంలోని ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలో టీవీ యాంకర్, రామగుండం నగరపాలక సంస్థ బ్రాండ్ అంబాసిడర్ కత్తి కార్తిక జన్మదిన వేడుకలను గురువారం నిర్వహించారు. ఆశ్రమంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంఘాల సలహాదారులు దయానంద్‌గాంధీ, గడ్డం మల్లేష్, గడ్డం శ్యాంకుమార్, జెట్టి రాము, ఆశ్రమ నిర్వాహకులు ఈవీ లక్ష్మీ, సీహెచ్ కృష్ణ, శ్రీనివాసరావు, అర్చన పాల్గొన్నారు.



వెండితెర



ఒక్క క్షణం
శ్రీనివాస(ఫోన్–241688)
11:30, 2:30, 6:30, 9:30.

ఎంసీఏ
న్యూఅశోక(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

హలో
ఊర్వశి(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

మంద కృష్ణ మాదిగ అరెస్ట్‌పై నిరసనలు

గోదావరిఖనిటౌన్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అరెస్ట్‌ను ఖండిస్తూ గురువారం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో స్థానిక నాయకులు నిరసన చేపట్టారు. కార్పొరేషన్ కార్యాలయం వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల కండువాలు ధరించిన రెండు గంటలు నిరసన తెలిపారు. అనంతరం నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎంఎస్ఎఫ్ అధికార ప్రతినిధి మాతంగి ఓదెలును అరెస్ట్ చేశారు. మంద కృష్ణ మాదిగను విడుదల చేయాలని కోరారు. లేదంటే మరిన్ని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఏబీసీడీ వర్గీకరణ కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మంద రవికుమార్, రాసపెల్లి రవికుమార్, ఉపాధ్యక్షులు కాంపెల్లి స్వామి, నక్క రాజేందర్, మైస రవి, ఇంజం సాంబశిరావు, రవి పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

ఎమ్మార్పీఎస్ నాయకుల బైండోవర్

జ్యోతినగర్: ఎమ్మార్పీఎస్ నాయకులను ఎన్టీపీసీ పోలీసులు బైండోవర్ చేశారు. ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మందకృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా ఎన్టీపీసీ పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెగడపల్లి మల్లేశ్, కాంపెల్లి శంకర్, ఈదునూరి పర్వతాలు, ఎన్‌రెడ్డి రామస్వామిని ముందస్తుగా అదుపులోకి తీసుకుని బైండోవర్ చేసినట్లు ఎన్టీపీసీ పోలీసులు తెలిపారు.

కార్మికశాఖ కార్యాలయం మూసివేతకు నిరసన

జ్యోతినగర్: మల్కాపూర్ రోడ్‌లో ఉన్న తెలంగాణ కార్మిక విభాగం సహాయ కార్మిక అధికారి కార్యాలయం గురువారం మూసివేసి ఉండడంతో నిరసన తెలిపారు. రవాణా వాహనాలకు కార్మికశాఖ లైసెన్సు ఉంటేనే రవాణాశాఖ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేస్తున్న క్రమంలో కార్యాలయం మూసివేయడంతో చాలా మంది ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. పనిదినం రోజు కార్యాలయం మూసివేయడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు చిలుక శ్రావణ్, అంతర్గాం మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు సీహెచ్.రాంమూర్తి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి పెంద్రు దిలీప్‌రెడ్డి పలువురు లారీల యజమానులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మాణాలను అడ్డుకున్న వీఆర్‌వో

జ్యోతినగర్: కార్పొరేషన్ ఇందిరమ్మకాలనీలో నూతనంగా నిర్మిస్తున్న కట్టడాలను రెవెన్యూ అధికారి మహేందర్ అడ్డుకున్నారు. గురువారం ఇందిరమ్మకాలనీలో నిర్మాణాలు చేస్తున్నారనే సమాచారంతో రెవెన్యూ సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కొత్త ఇంటి నిర్మాణం కోసం పునాదులు తీస్తున్న నిర్మాణాన్ని గుర్తించి పనులను నిలుపుదల చేశారు. ఇందిరమ్మ కాలనీలో నూతనం నిర్మాణాలకు అనుమతులు లేవని ఎవరైనా నిర్మిస్తే చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.

ఆకట్టుకున్న సైన్స్‌ఫేర్

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని మార్కండేయకాలనీలోని గాయత్రి పాఠశాలలో గురువారం ఏర్పాటుచేసిన సైన్స్‌ఫేర్ పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడ చక్రపాణి హాజరై సైన్స్‌ఫేర్‌ను ప్రారంభించి సైన్స్‌బిట్‌నుతిలకించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సమ్మిరెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పీటీ.స్వామి, చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవాధ్యక్షుడు అశోక్ రావు, అధ్యక్షుడు గోలి రమణారావు, ట్రస్మ అధ్యక్షుడు అంజారెడ్డి పాఠశాల నిర్వాహకులు అదర్‌సండే సమ్మారావు, డైరెక్టర్ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ ప్రక్షాళనపై లింగాపూర్‌లో గ్రామసభ

రామగుండం: ఇటీవల గ్రామాల్లో నిర్వహించిన భూప్రక్షాళనలో వచ్చిన దరఖాస్తులను గురువారం అంతర్గాం మండలంలోని లింగాపూర్‌లో చదివి వినిపించారు. శుద్ధీకరణలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా సర్దుబాటుపై ఎలాంటి అభ్యంతరాలు లేకుండా రెవెన్యూరికార్డుల్లో ఎంట్రీ చేస్తున్నామన్నారు. భూశుద్దీకరణ అన్ని గ్రామాల్లో పారదర్శకంగా చేపడుతున్నామన్నారు. గ్రామసభలో సర్పంచ్ అర్శనపల్లి మల్లేశ్వరీ, ఎంపీటీసీ ఇరికిళ్ల పద్మ, వీఆర్వో అజీం, వీఆర్వో తదితరులున్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

జ్యోతినగర్: ఇళ్లలోని తడి, పొడి చెత్తను విడదీసి రెండు వేర్వేరు డబ్బాల్లో వేయాలని కార్పొరేటర్ కత్తెరమల్ల సుజాత ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం 3వ డివిజన్‌లోని అన్నపూర్ణకాలనీలో ఇంటింటికి వెళ్లి చెత్త పడేయడంపై మహిళలకు వివరంగా తెలిపారు. స్వచ్ఛసర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఏఈ ప్రత్యూష, సీవో శ్వేత, శానిటరీ సూపర్‌వైజర్లు సంపత్, రాజు, ఆర్పీలు స్వప్న, ధనలక్ష్మిలు పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాక్సిన్లపై ఆరోగ్య సమావేశం

రామగుండం: అంతర్గాం మండలంలోని ముర్మూర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు వాక్సిన్లపై ఆరోగ్య సమావేశం నిర్వహించారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు ఈనెల 28,29,30 తేదీల్లో పోలియో చుక్కలు వేయించాలని, ప్రీస్కూల్ విద్యార్థులకు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందించాలన్నారు. ప్రతినెల 23న జరిగే పోషక పదార్థాల పంపిణీ కార్యక్రమానికి చిన్నారుల తల్లిదండ్రులు హాజరుకావాలన్నారు. సర్పంచ్ సంకటి సుధాకర్, వైస్‌ఎంపీపీ పవన్, అంగన్‌వాడీ టీచర్ విమల, సూపర్‌వైజర్ శశికళ, పలువురు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వాలీబాల్ నెట్‌ల పంపిణీ

జ్యోతినగర్: రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలకు వాలీబాల్ నెట్‌లను అందించారు. గురువారం ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లోని మహాత్మాగాంధీ క్రీడామైదానంలో సీఎస్సార్ ఆధ్వర్యంలో వాలీబాల్ నెట్‌లతో పాటు వాలీబాల్స్‌ను స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ నెల 21న ఎన్టీపీసీ రూరల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం నిర్వహిస్తుండడంతో విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం సాధించేందుకు క్రీడాపరికరాలను అందించినట్లు ఏజీఎం రఫీక్‌ఉల్ ఇస్లాం అన్నారు. ఎన్టీపీసీ స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజశేఖర్, హెచ్‌ఆర్ అధికారి దేవదాసు, సీఎస్సార్ విభాగం అధికారులు, 18 పాఠశాలలకు చెందిన పీఈటీలు పాల్గొన్నారు.

రైతులను బెదిరిస్తే కఠిన చర్యలు

యైటింక్లయిన్‌కాలనీ: ప్రతివారం నిర్వహించే సోమవారం సంతను యథావిధిగా కొనసాగించాలని, సంతలో కూరగాయలు అమ్మేవారిని అడ్డుకుంటే చర్యలు తీసుకుంటామని గోదావరఖని టూటౌన్ సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గురువారం షాపింగ్ కాంప్లెక్స్‌లో నిర్వహించే సంత వ్యాపారుల్ని పిలిపించి మాట్లాడారు. రైతులు, వ్యాపారస్తులను ఎవరైనా బెదిరిస్తే ఊరుకోబోమన్నారు. కొంత మంది స్వలాభం కోసం సంతను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు మాదృష్టికి వచ్చిందన్నారు.

నేడు ఐటీఐ విద్యార్థులకు అప్రెంటీస్, ఉపాధి జాబ్‌మేళా

రామగుండం: జిల్లా కేంద్రంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లో శుక్రవారం వివిధ ట్రేడ్లలో ఐటీఐ పూర్తిచేసిన విద్యార్థులకు అప్రెంటీస్, జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు రామగుండం ఐటీఐ ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్‌లోని ఆదర్శ ఆటోమోబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వారికి ఐటీఐలో డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, సీడీఈ ఆటోమోబైల్ ట్రేడ్స్‌లో ఐటీఐ పూర్తిచేసి ప్రతిభగల విద్యార్థులకు జాబ్‌మేళాలో ఎంపికచేసి అప్రెంటీస్‌తో పాటు ఉపాధి కల్పించనున్నారన్నారు. ఔత్సాహికులైన విద్యార్థులు ఉదయం గం.10.30 లకు పెద్దపల్లి ఐటీఐ ప్రాంగణంలో జరిగే ఇంటర్వ్యూలకు పూర్తి ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా హాజరుకావాల్సి ఉంటుందన్నారు.

ఖాజిపల్లిలో మహిళా సమాఖ్య సమావేశం

జ్యోతినగర్: కార్పొరేషన్ 46వ డివిజన్ ఖాజిపల్లిలో పట్టణ ఇందిరాక్రాంతి పథం (మెప్మా) సమావేశం జరిగింది. గురువారం ఖాజిపల్లి గ్రామ కమ్యూనిటీ హాలులో జీవనజ్యోతి స్లమ్ సమాఖ్య సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ సోమారపు లావణ్య పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించే రుణాలను పొందినవారు సకాలంలో చెల్లించి మిగతా వారికి అవకాశాలు కల్పించాలన్నారు. రుణాలు పొందినవారు ఆర్థికంగా మందుకెళ్లాలన్నారు. సీవో ప్రియదర్శిని, మెప్మాసభ్యులు, సమాఖ్య మహిళలు పాల్గొన్నారు.

మూడో రోజు రిలే దీక్షలు

రామగుండం: అంతర్గాం మండలంలోని రాయదండి ఆలయ భూముల కోసం చేస్తున్న రిలే దీక్షలు గురువారం మూడో రోజుకు చేరాయి. కార్పొరేటర్ షమీమ్‌సుల్తానా దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అధికారులు స్పందించి ఆలయ భూముల పరిరక్షణకు పాటుపడాలని కోరారు. దీక్షలో కూర్చున్న వారిలో ధర్మాజి లస్మమ్మ, రాజమల్లమ్మ, మేడి వసంత, వనిత, ధర్మాజి కావేరి, రాజేశ్వరి ఉన్నారు.

ఆయుత ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరణ

జ్యోతినగర్: సీపీఎస్ ఆధ్వర్యంలో ఆయుత ధర్మ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. గురువారం ఎన్టీపీసీ రామగుండం టీటీఎస్‌లోని ప్రభుత్వ జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల ఆవరణలో సీపీఎస్ రామగుండం మండలాధ్యక్షుడు సుబ్బని తిరుపతి, ప్రధానకార్యదర్శి శంకరయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగే ఆయుత ధర్మ దీక్షలో అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. పాత పెన్షన్ సాధనే ధ్యేయంగా ఉద్యోగులందరు ఆయుత ధర్మ దీక్షలో పాల్గొనాలని కోరారు. డీటీఎఫ్, పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

గోదావరిఖని: వేములవాడలో ఈ నెల 5, 6 తేదీల్లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ తెలిపారు. 5న రాష్ట్ర పదాధికారుల సమావేశం, 6న రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశాల్లో బీజేపీ ఎస్సీమోర్చా జాతీయ ప్రధానకార్యదర్శి చిన్నరాము, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత సాంబమూర్తి, దళిత మోర్చా అధ్యక్షుడు వేముల అశోక్ హాజరై దళితుల సమస్యలపై పలు తీర్మాణాలు చేస్తారన్నారు.

లో ఓల్టేజీని నివారించాలి

కోల్‌సిటీ: గోదావరిఖని వినాయకనగర్‌లో లో ఓల్టేజీ విద్యుత్ సమస్యను నివారించాలని వినాయకనగర్ అభివృద్ధి కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ట్రాన్స్‌కో ఏఈకి వినతిపత్రం అందించినట్లు కమిటీ నాయకులు తెలిపారు. లో ఓల్టేజీ విద్యుత్‌ను నివారించేందుకు ట్రాన్స్‌ఫార్మర్లు బిగించాలని కోరారు. స్పందించిన ఏఈ లోఓల్టేజీ సమస్యల నివారణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

రైల్వే ప్లాట్‌ఫాంపై అయ్యప్పస్వాముల ఇక్కట్లు

రామగుండం: న్యూఢిల్లీలో దట్టమైన పొగమంచు కారణంగా ఢిల్లీ నుంచి బయలుదేరే ఎక్స్‌ప్రెస్ రైళ్లన్నీ గంటల తరబడి ఆలస్యంగా నడుస్తున్నాయి. గురువారం న్యూఢిల్లీ నుంచి కేరళ వెళ్లాల్సిన కేరళ ఎక్స్‌ప్రెస్ రైలు ఏడు గంటలు ఆలస్యంగా నడిచింది. దీంతో శబరిమలకు వెళ్లే అయ్యప్ప స్వాములు రామగుండం రైల్వేస్టేషన్‌లోనే భిక్షచేసి ఇరుముళ్లను కుర్చీపై పెట్టి ఓ కునుకుతీశారు. ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. రైళ్ల ఆలస్యాన్ని కూడా రైల్వే అధికారులు సరైన సమయం నిర్ధారించకపోవడంతో ప్రయాణికులు రైలు సమయానికి రైల్వేస్టేషన్‌కు చేరుకుని ఇక్కట్లకు గురయ్యారు.





రామగిరి మండలం మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారి గొల్లపల్లె వద్ద రోడ్డు పక్కన మోడువారిన వృక్షం ఎప్పుడు పడిపోతుందో తెలియకుండా ప్రమాదకరంగా ఉంది. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి వృక్షాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440381258

న్యూస్ బాక్స్

మంగపాట రహదారి నిర్మాణం ప్రారంభం

కమాన్‌పూర్: మండలంలోని గుండారం పరిధి రాజాపూర్ నుంచి రైతులు పొలాలకు వెళ్లే మంగపాట దారి నిర్మాణాన్ని సర్పంచ్ ఆకుల గట్టయ్య గురువారం ప్రారంభించారు. కమాన్‌పూర్, రాజాపూర్, గుండారం, కిష్టంపల్లె రైతులకు చెందిన పంట భూములు ఈ రహదారి వెంటే ఉండడంతో ప్రతీ ఏడాది వర్షాకాలంలో పూర్తిగా బురదగా మారి నడవడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామస్తులు మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్ట మధుకు వివరించారు. దీంతో రెండు రోజుల్లోనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిషన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని బాలకృష్ణ, వార్డు సభ్యులు గోస్కుల లక్ష్మీనారాయణ, పిడుగు అంజి, మాజీ సర్పంచ్ అడ్వాల చంద్రయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ జంగిలి కనుకయ్య, నాయకులు సదయ్య, ఓదెలు, కాంట్రాక్టర్ రాజేశం పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరించాలి

కమాన్‌పూర్: కమాన్‌పూర్ పంచాయితీలో అభివృద్ధి పనులు చేపట్టడానికి వార్డు సభ్యులు, ప్రజలు సహకరించాలని సర్పంచ్ కొంతం సత్యనారాయణ అన్నారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గురువారం జరిగిన గ్రామసభలో పలు తీర్మాణాలు చేశారు. గ్రామంలో పలు వాడల్లో సీసీ రోడ్లు, పారిశుధ్యం, హైమస్‌లైట్ల ఏర్పాటు, బోరుబావులకు మోటార్ల బిగింపు వంటి అభివృద్ధి పనులు చేపట్టడానికి తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఖలీమోద్దిన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

భూ రికార్డుల శుద్ధీకరణ పత్రాలు అందజేత

రామగిరి(సెంటినరీకాలనీ): ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల శుద్ధీకరణ సర్వే పూర్తి చేయడంతో రామగిరి మండలం రత్నాపూర్‌లో డిప్యూటీ తహసీల్దార్ కరిమికొండ రమేశ్ గ్రామంలోని రైతులకు పహాణీపత్రాలను గురువారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పహాణీల పరంగా ఇబ్బందులు తలెత్తకుండా ఉండడంతోపాటు ఎవిరి భూములు వారి స్వాధీనంలో ఉంచుకోవడం, భూమిపై తమకు ఖచ్చితమైన అవగాహన ఉంచుకోగలుగుతారన్నారు. సర్పంచ్ బోగె లింగయ్య, ఎంపీటీసీలు శ్రీనివాస్, పల్లె ప్రతిమ, వీఆర్వో వీఆర్ఏ పాల్గొన్నారు.

కమాన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల శుద్ధీకరణతోపాటు వచ్చే ఏడాది నుంచి రైతులు సాగు చేసే పంటల పెట్టుబడి కోసం రూ.8 వేలు ఇవ్వాలనే లక్ష్యంతో గతేడాది సెప్టెంబర్ 9 నుంచి డిసెంబర్ 31 వరకు కమాన్‌పూర్ మండలంలో రెండు టీంలు ప్రతి గ్రామంలో పది రోజు పాటు భూ రికార్డుల సర్వే చేపట్టి పట్టాదారులకు వన్‌బీ నమూనాపత్రులు అందజేశారు. అభ్యంతరాలను స్వీకరించి గ్రామసభలు సైతం పూర్తి చేశారు. సవరించిన వన్ బీ, పహాణిలో తప్పులు ఉండడంతో ఈనెల 2 నుంచి గ్రామాల్లో తప్పుల సవరణకు సర్వే నిర్వహిస్తున్నారు. మొదటిసారి భూసమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు పెట్టుకున్న పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈసారైనా భూ సమస్యలు పరిష్కారం అయ్యేనా? అనే సందేహాలు మండల ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.



• వన్'బీ' పహణీలను సరిచేయని అధికారులు • తప్పల సవరణకు గ్రామాల్లో సదస్సులు
• వివాదాస్పదానికి దారితీస్తున్న భూములు • అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

భూ సమస్యలు పరిష్కారమయ్యేనా..?

మొత్తం రెవెన్యూ గ్రామాలు	11
మొత్తం సర్వే నంబర్లు	8373
మొత్తం భూమి విస్తీర్ణం	13309
తప్పలు లేకుండా ఉన్న సర్వే నంబర్లు	3746
అభ్యంతరం లేకుండా ఉన్న భూమి	4479 ఎకరాలు
పట్టాదారు ఖాతాలు	7026
సవరించిన ఖాతాలు	5553
ఇప్పటి వరకు పూర్తయిన సర్వే	98 శాతం

కమాన్‌పూర్ మండలంలోని 11 రెవెన్యూ గ్రామాల్లో డిసెంబర్ 31 వరకు మూడు నెలల నుంచి భూ రికార్డుల సర్వే చేపట్టారు. మండలంలో 98 శాతం సర్వే పూర్తి చేసినట్లు రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. మొత్తం 8373 సర్వే నంబర్లు ఉండగా 3746 సర్వే నంబర్లు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ఉన్నాయి. ఇంకా 4775 సర్వే నంబర్లను సవరించాల్సి ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. 7026 పట్టాదారు ఖాతాలుండగా ఇందులో 5553 ఖాతాలను క్లియర్ చేసి ఆన్‌లైన్ చేశారు.

కీలకం కానున్న రెండో దశ

డిసెంబర్ 31వరకు చేపట్టిన భూ రికార్డుల సర్వే ఏ గ్రామంలో కూడా వంద శాతం పూర్తి కాకపోవడంతో అధికారులు మళ్లీ గ్రామాల బాట పట్టారు. సవరించిన పహాణీ, వన్‌బీలో తప్పులు దొర్లడంతో అధికారులు గ్రామాలకు వెళ్లి పహాణిలను చదివి వినిపిస్తుండడంతో మా సమస్య పరిష్కారం కాలేదు అనగానే మళ్లీ వారి నుంచి అభ్యంతరాలు తీసుకుంటున్నారు. దీంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈసర్వేతోనైనా ఏళ్ల తరబడి పరిష్కారం కానీ భూ సమస్యలు పరిష్కారం అవుతాయో? లేదో? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

వీఆర్వోలపై ఆరోపణలు

గ్రామ రెవెన్యూ అధికారులపై మండల ప్రజల నుంచి పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సాదాబైనామా, ఆర్వోఆర్, మెటివేషన్ చేయడంలో వీఆర్వోలు పలువురి వద్ద నుంచి డబ్బులు తీసుకుని పని చేయడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇక్కడ పని చేసే ఓ వీఆర్వో రైతుల నుంచి భారీగా డబ్బులు తీసుకొని పట్టాలు చేయకపోవడంతో పలువురు రైతులు ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో విచారణ జరుగుతున్నట్లు సమాచారం. గతంలో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన ఓ వీఆర్వో డబ్బులకు ఆశపడి ఇతరుల భూములను మరొకరి పేరుపె రికార్డుల్లో ఎక్కిండడంతో ఆందోళన చెందుతున్నారు.

అభ్యంతరాలుంటే దరఖాస్తు చేసుకోవచ్చు



మూడు నెలల నుంచి నిర్వహించిన భూ రికార్డుల శుద్ధీకరణ సర్వే డిసెంబర్ 31తో పూర్తి చేశాం. 98 శాతం భూ సమస్యలు పరిష్కరించాం. రికార్డుల్లో తప్పులు లేకుండా వంద శాతం సర్వే పూర్తి చేయడానికి గ్రామాల్లో రెండో దశ సర్వే చేపట్టాం. అభ్యంతరాలు లేదా రికార్డుల్లో తప్పులుంటే నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు.

– రాజమణి, తహసీల్దార్, కమాన్‌పూర్

39 గుంటల భూమికి 28 గుంటలే ఉంది..



నేను గతంలో గుండారం శివారులో సర్వే నంబర్ 42-జలో 39 గుంటల భూమిని కొనుగోలు చేశా. పట్టాదారు పాసుపుస్తకంలో 39 గుంటల భూమి నమోదు చేశారు. ఆన్‌లైన్ కాకముందు పహాణి, వన్‌బీల్లో 39 గుంటల భూమి ఉన్నట్లు అధికారులు ఇచ్చారు. నెల క్రితం గ్రామంలో జరిగిన సర్వేలో రికార్డులో 29 గుంటల భూమి ఉందని చెప్పడంతో దరఖాస్తు చేసుకున్న. రెండు రోజుల కిత్రం గ్రామంలో నిర్వహించిన సర్వే వద్దకు వెళ్లి రికార్డులు చూసుకోగా 28 గుంటల భూమి ఉందని రికార్డు చేశారు. భార్యభర్తలం కాయకష్టం చేసి కొనుగోలు చేసిన భూమి రికార్డులో లేకపోవడంతో అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న వారే లేరు.

– దీటి చంద్రయ్య, గుండారం

ఎమ్మార్పీఎస్ నిరసన

మంథని: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ శాంతియుతంగా ఉపవాస దీక్ష చేస్తున్న సమయంలో ప్రభుత్వం అతడిని అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి మంథని చందు మాదిగ అన్నారు. మంథని ప్రధానచౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం మౌనదీక్ష చేశారు. ఈ సందర్బంగా చందు మాట్లాడుతూ అరెస్టుల వల్ల ఒరిగేది ఏమీ లేదన్నారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపి



నిరసన తెలుపుతున్న నాయకులు

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలన్నారు. నాయకులు గాడెపు బానేష్, కుంటల వెంకటి, ఆలి రామన్న, చందు, రాజు, రామన్న, దేవేందర్, రవి, సాగర్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్



క్లోరినేషన్ చేయించాలి

ముత్తారం మండలం లక్కారంలో కొద్దిరోజుల నుంచి తాగునీటిని క్లోరినేషన్ చేయించడం లేదు. గ్రామాల్లో ప్రబలుతున్న విషజ్వరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలోని రక్షిత మంచినీటి పథకాలలో క్లోరినేషన్ చేయించేలా చర్యలు తీసుకోవాలి.

– తాళ్లపల్లి బాలయ్య, లక్కారం

వెండితెర



పడిపోయా నీ మాయలో..
శ్రీనివాస(ఫోన్–241688)
గృహం
న్యూఅశోక(ఫోన్–244885)
జవాన్
ఊర్వశి(ఫోన్–244885)
కమాన్‌పూర్
ఎంసీఏ
వెంకటేశ్వర
11:00, 2:00, 6:00, 9:00.

పెన్షన్ కోసం పడిగాపులు..!



కమాన్‌పూర్: నెలనెల పింఛన్ తీసుకోవడానికి వచ్చే వృద్ధులు మండల కేంద్రంలోని సమగ్ర సేవ కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్నారు. పింఛన్ తీసుకోవాడానికి ప్రభుత్వం బయోమెట్రిక్ అమలు చేయడంతో వృద్ధులకు ఇబ్బందులు తప్పడం లేదు. చలికాలం కావడంతో వృద్ధుల వేలిముద్రలు బయోమెట్రిక్ మిషన్‌కు అనుసంధానం కాకపోవడం లేదు. ఉదయం వచ్చి సాయంత్రం వరకు నిరీక్షిస్తున్నారు. వేలి ముద్రలు పడకపోతే తిరిగి మరో రోజు రావాల్సి వస్తుందని పింఛన్‌దారులు వాపోతున్నారు.

Zone Guide

11న పాయసోత్సవం

ముత్తారం: లద్నాపూర్‌లోని శ్రీదేవి, భూదేవి సహిత శ్రీరంగ నాయకుల, శ్రీదాసాంజనేయ ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 11న పాయసోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల శ్రీనివాసాచార్యులు తెలిపారు. పాయసోత్సవంలో భాగంగా 108 మంది నూతన దంపతులకు లేదా 108 మంది నూతన వధువులకు 108 గంగాళంల్లో పాయసం అందించనున్నట్లు వివరించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించనున్న కార్యక్రమానికి పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కమాన్‌పూర్ మండల ప్రజాప్రతినిధులు

ఇనగంటి ప్రేమలత	ఎంపీపీ	9000400024
కొట్టె భూమయ్య	వైస్ ఎంపీపీ	9866534011
సంపత్‌యాదవ్	జెడ్పీటీసీ	9603135829
పీట్ల మంజుల	ఏఎంసీ చైర్మన్	9989118444
సత్యనారాయణ	సర్పంచ్(కమాన్‌పూర్)	9989049490
ఆకుల గట్టయ్య	సర్పంచ్(గుండారం)	9949308372
పులిపాక శారద	సర్పంచ్(రొంపికుంట)	9704226375
వైనాల అనిత	సర్పంచ్(జూలపల్లి)	9010226266
సాగి శ్రీధర్‌రావు	సర్పంచ్(నాగారం)	9848254437

మానిటరింగ్ కమిటీ పరిశీలన



త్రీఆర్స్‌పై మానిటరింగ్ చేస్తున్న కమిటీ సభ్యుడు దివాకర్

కమాన్‌పూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల కనీస సామర్థ్యాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన త్రీఆర్స్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పీ, రాజాపూర్ పీఎస్‌లో రాష్ట్ర మానిటరింగ్ కమిటీ సభ్యులు గురువారం పరిశీలించారు. విద్యార్థుల్లో ప్రగతి, సీసీఈ పద్ధతి అమలు, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు చెప్పే విధానం తెలుసుకున్నారు. ఈసందర్భంగా కమిటీ సభ్యుడు దివాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమికస్థాయిలో 3, 4, 5 తరగతులు, ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంచాలనే లక్ష్యంతో గతేడాది ఆగస్టు 1నుంచి త్రీఆర్స్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. 45 నుంచి 60 రోజులపాటు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో కనీస సామర్థ్యాలు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. విద్యార్థుల పుస్తకాల బరువు విషయంలో పాఠశాల ఉపాధ్యాయులు మార్గదర్శకాలు పాటించే విధంగా సూచించామన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులున్నారు.

ఎమ్మెల్యే హామీతో సమస్యలు పరిష్కారం

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లిలో ఎమ్మెల్యే పుట్ట మధు ఇచ్చిన హామీలతో గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతున్నట్లు టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అడెపు రమేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మన ఊరు–మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా బుధవారంలో గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మల్లన్న కుంటను అభివృద్ధి చేయాలని, డబుల్‌రోడ్డు నిర్మించాలని కోరడంతో డబ్బుల్ రోడ్డుకు రూ.1.40 కోట్లు మంజూరు చేసినట్లు కొద్ది రోజుల్లోనే అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే ఓసీపీ–1లో నూతనంగా చేపట్టే కాంట్రాక్టు పనుల్లో యువకులు ఉపాధి కల్పిస్తానని చెప్పడం హర్షణీమని అన్నారు. ఎమ్మెల్యే హామీలతో గ్రామంలో సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని అన్నారు. సమావేశంలో నాయకులు గోన్కుల జగన్, జంగిలి కొమురయ్య, వెంకటరాజిరెడ్డి, మరబోయిన ముత్యాలు, ఎలబోయిన రాంమూర్తి, కుమార్ పాల్గొన్నారు.

దాడి కేసులో యువకుడి అరెస్ట్

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్ పంచాయతీ అమరాబాద్‌కు చెందిన బిస్కుల సంతోశ్ అనే యువకుడి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై షేక్ మస్తాన్ వలీ తెలిపారు. అదే గ్రామానికి పోలం ఎల్లయ్య అనే వ్యక్తితో పైపులైన్ విషయంలో గొడవపడి దాడి చేసిన కేసులో సంతోశ్‌ను అరెస్ట్ చేశామని ఎస్సై వివరించారు.

బగుళ్ల ముఖద్వారం నిర్మాణం చేపట్టేదెన్నడు?

ముత్తారం: అపరకాశీగా పేరొందిన ముత్తారం మండలం మచ్చుపేట సమీపంలోని బగుళ్ల ఆలయాల ప్రధాన రహదారిపై ముఖద్వారం(కమాన్) నిర్మాణం పట్ల నీలినీడలు కమ్ముకుంటున్నాయి. పుట్ట లింగమ్మ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో ఓడేడ్, గోదావరిఖని ప్రధాన రహదారిని ఆనుకుని కమాన్ నిర్మాణానికి మార్చి 13న ఎంపీపీ అత్తె చంద్రమౌళి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి నిర్మాణం పునాదులకే పరిమితం కావడంతో పూర్తి అవుతుందా? అని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కమాన్ నిర్మాణానికి తీసిన పూనాది గోతి పలు ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. బగుళ్ల ముఖద్వారం పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తప్పుల సవరణకు దరఖాస్తు చేసుకోవాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ముత్తారం: మండలంలో నిర్వహించిన భూ రికార్డుల శుద్ధీకరణలో భాగంగా రికార్డుల్లో తప్పులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఇందారపు పుష్పలత అన్నారు. మండలంలోని మచ్చుపేట, లక్కారం, పారుపెల్లి పంచాయతీ పరిధి శాత్రాజ్‌పల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన భూ రికార్డుల శుద్ధీకరణ సవరణ రెవెన్యూ గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. ఈనెల 26న తుది జాబితా విడుదల కానున్న నేపథ్యంలో సవరణ చేసిన పహాణీలు, 1బీలలో తప్పులు ఉన్నట్లయితే రెండురోజుల్లో దరఖాస్తులు చేసుకోవడం వల్ల సవరణ చేయడం జరుగుతోందని వివరించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, ఆర్‌ఐ పోచయ్య, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ముత్తారం: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈనెల 7న గజ్వేల్‌లో 10వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో నిర్వహించనున్న అయిత ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు లింగం శ్రీనివాస్ కోరారు. మండలంలోని కేశనపల్లి పంచాయతీ దరియాపూర్ శివారులోని మోడల్ స్కూల్ ఆవరణలో అయిత ధర్మదీక్ష పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఎస్ విధానం రాష్ట్రంలోని లక్ష మంది ఉద్యోగులకు గుదిబండగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 సెప్టెంబర్‌లో 653, 654, 655 జీవోల ద్వారా అములులోకి వచ్చిన సీపీఎస్ రద్దుకు రాష్ట్ర ప్రభుత్వమే మరో జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో పెద్దపీట వేసే ప్రభుత్వం తక్షణమే స్పందించి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న అయిత ధర్మ దీక్షకు ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, రాజు, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, నీలిమ, గోవింద్, రాజ్‌కుమార్, సక్రు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ





డాక్టర్ ప్రణవ్
అంశం : రేబిస్ వ్యాధి
వైద్యాధికారి, ముత్తారం

ప్రశ్న: రేబిస్ వ్యాధికి మరో పేరు ఏమిటి?
జవాబు: రేబిస్ వ్యాధిని జలభీతి వ్యాధి అని కూడా పిలుస్తారు.
ప్రశ్న: రేబిస్ వ్యాధి ఎలా వస్తుంది?
జవాబు: రేబిస్ అనే వైరస్ వల్ల సంక్రమిస్తుంది. రేబిస్ వైరస్‌ను రాబ్డో వైరస్ అని కూడా పిలుస్తారు.
ప్రశ్న: వ్యాధి ఎలా వ్యాపిస్తుంది?
జవాబు: కుక్కకాటు వల్ల ఈ వైరస్ మానవ శరీరంలోకి ప్రవేశిస్తుంది.
ప్రశ్న: కుక్కకాటుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయా?
జవాబు: కుక్క, పాము, తేలు కాటుకు తీసుకోవాల్సిన వ్యాక్సిన్స్ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయి.
ప్రశ్న: వ్యాధి సంక్రమణకు ఎన్ని రోజులు పడుతుంది?
జవాబు: 2 నుంచి 16 వారాల్లో ఈవ్యాధి సంక్రమిస్తుంది.
ప్రశ్న: వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయి?
జవాబు: తలనొప్పి, జ్వరం, నీటిని చూస్తే భయం, వణుకు, పక్షవాతం, వాంతులు, గొంతువాపు వస్తుంది.
ప్రశ్న: వ్యాధి నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలు?
జవాబు: వ్యాధి నివారణ కోసం యాంటీ రేబిస్, రేబిపోల్ అనే ఇంజక్షన్లు వేసుకోవాలి.
– ముత్తారం

బతుకు చిత్రం

“వారిదో వింతైన జీవనం.. ఊరి చివరన గుడిసెలు.. వెన్నెల వెలుగే వారి జీవితానికి వెలుగులు.. ఉమ్మడి కుటుంబం వారి బతుకు పోరాటానికి ప్రతీక. సొంతిల్లు లేదు.. సొంతూరు ఉండదు.. వారు బహుదూరపు బాటసారులు.. ఊళ్లో పండుగైతే ఇంట్లో పండుగైనట్లు సంబర పడతారు. పల్లె సంస్కృతికి అద్దం పడుతూ గంగిరెద్దులను వెంట వేసుకుని పల్లెల్లో ఆడిపాడుతారు. గంగిరెద్దు.. పొట్టేలు విన్యాసాలతో చూపరులను ముగ్ధులను చేస్తారు. వారే గంగిరెద్దుల కులస్తులు. ఖరీఫ్ వరికోతలు పూర్తయి.. సంక్రాంతి పండుగ వస్తున్న తరుణంలో పల్లెల్లోకి వచ్చి సందడి చేస్తున్నారు. ఈ సందర్భంగా వారిని జీవన పోరాటంపై ‘బతుకుచిత్రం’ కథనం...



డూ..డూ.. బసవన్న

- గంగిరెద్దు ఆటలు.. పల్లె సంస్కృతికి బాటలు • ఊరు పదానికి వారధులు
- సంచార జీవులు.. ఊరి చివర గుడిసెలు • ఉమ్మడి కుటుంబానికి ప్రతీక
- ఇదీ.. గంగిరెద్దుల వారి బతుకు చిత్రం

మల్యాల(చొప్పదండి): అయ్యగారికి దణ్ణం పెట్టు.. అవ్వగారికి దణ్ణం పెట్టు..రైతన్నలకు దీవెనలియ్యి బసవన్న.. అంటూ ఊరూరా తిరుగుతూ పల్లె సంస్కృతిని కాపాడుతున్నారు గంగిరెద్దులవారు.ఏడాదిలో తొమ్మిది నెలలు ఊరూరా తిరుగుతూ..గంగిరెద్దు ఆటలు..పొట్టెలు కొట్లాటలతో సందడి చేస్తారు. ఇంటింటా యాచిస్తూ పొట్ట పోసుకుంటారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో..



పొట్టేలుతో విన్యాసం..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో గంగిరెద్దుల కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ప్రాంతంలోని ధర్మరాజుపల్లిలో 500 కుటుంబాలు, కందుగులలో 150 కుటుంబాలు, చిగురుమామిడిమండలంలో 100, జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నర్సింహులపల్లిలో 100 కుటుంబాలు, పెద్దపల్లి జిల్లా గర్రెపల్లి శివారులో 50 కుటుంబాలు ఉన్నాయి. వీరే కాక ఉమ్మడి జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో వీరు సంచార జీవనం గడుపుతుంటారు.



వస్తువులు విక్రయించేందుకు వెళ్తున్న మహిళలు

పల్లె సంస్కృతికి.. వారధులు



గంగిరెద్దు విన్యాసం

ఏడాదంతా గ్రామాల్లో సంచరిస్తూ.. గంగిరెద్దుల ఆటలతో సంస్కృతి, సంప్రదాయాలను వివిధ గ్రామాల్లో ప్రచారం చేస్తూ వారధులుగా నిలుస్తున్నారు. దానం చేసిన వారిని స్మరిస్తూ ఆటలు ఆడుతారు. ‘డూ..డూ.. బసవన్న వచ్చాడు తల్లి..ఏరువాకా సాగరో రన్నో రైతన్న’..అంటూ స్వయంగా తయారు చేసిన వాయిద్యం సొన్నాయితో పాటలు పాడుతూ ఇంటింటికి తిరిగి యాచిస్తుంటారు. గంగిరెద్దుల ఆటకు గ్రామాల్లోని కొందరు తమ కుటుంబీకుల పేరుమీదుగా గొర్రె పొట్టేలను, మరికొంతమంది తమ పూర్వీకుల పేరుమీదుగా ఆభరణాలు దానం చేస్తుంటారు. పట్టణీకరణతో పల్లె సంస్కృతి కనుమరుగవుతున్నా.. ఏటా గ్రామాల్లో తిరుగుతూ గంగిరెద్దుల ఆటలు ఆడుతూ పల్లె సంస్కృతికి ప్రాణం పోస్తున్నారు.

చిమ్మ చీకటే.. వెన్నెల వెలుగులు..

ఏడాదిలో తొమ్మిది నెలలపాటు గంగిరెద్దులతో గ్రామాల్లో సంచరిస్తుంటారు. ఊరి చివరి పొలాల్లో గుడిసెలు వేసుకుని, పురుషులు గంగిరెద్దు ఆటలు ఆడిస్తుండగా, మహిళలు కట్టెలు ఏరుకుని వచ్చి, బండరాళ్లపై అన్నం ఉడకబెట్టి, చిమ్మచీకట్లోనే వెన్నెల వెలుగులను వెదుకుతూ కాలం వెళ్లదీస్తున్నారు. మహిళలు దువ్వెనలు, పిన్నీసులు, కాంటలు, దువ్వెనలు, సబ్బు డబ్బాలు ఊరూరా తిరిగి విక్రయిస్తున్నారు.

ఉమ్మడి కుటుంబానికి ప్రతీక..

ఉమ్మడి కుటుంబానికి గంగిరెద్దులవారు ప్రతీకగా నిలుస్తున్నారు. గంగిరెద్దుల ఆటల కోసం గ్రామాలు పంచుకున్నప్పటికీ ఆయా గ్రామాల్లో ఉమ్మడిగా ఆటలు ఆడుతున్నారు. మూడు తరాలుగా గంగిరెద్దు ఆటలు ఆడే నర్సింహులపల్లికి చెందిన బత్తిని కుటుంబ సభ్యులు అందరూ కలిసి మెలసి ఉంటున్నారు. 50మంది ఒకోచోట గుడిసెలు వేసుకుని ఉమ్మడిగా కలిసిమెలసి జీవిస్తున్నారు.

తాతల నాటి నుంచి..



మా తాతల నాటి నుండి గంగిరెద్దుల ఆటలే ఆడుతున్నాం. నా కొడుకులు, వాళ్ల కొడుకులు ఇప్పుడైతే గంగిరెద్దు ఆటలు ఆడుతున్నరు. ఆ తర్వాత తరం ఎట్ల ఉంటదో. ఏ ఊరికిపోయినా గంగెడ్లోడ్లు అచ్చిండ్రంటే ఆడబిడ్డ లెక్క చూసింద్రు.

– బత్తుల అంకూస్, నర్సింహులపల్లి

మాదంతా ఒకటే కుటుంబం



మా చిన్నబాపు, మా బాపు, మేం అందరం కలిసే ఉంటాం. ఒక్కరికి ఆపదొచ్చినా అందరం ఆదుకుంటాం. ఊర్లళ్ల గంగెద్దుల ఆటలు ఆడినన్ని రోజు ఆ ఊరి పొలిమేరల్లో ఉంటాం. కష్టమైన..సుఖమైన కలిసే పంచుకుంటం.

– బత్తుల చిన్నగంగయ్య, నర్సింహులపల్లి

ఊళ్లో పండగైతే..మా ఇంట్లో పండగే..



మేం ఉండే చుట్టు పక్కల గ్రామాల్లో ఎక్కడ పెండ్లి అయినా..సావైనా..పురుడైనా.. పుట్టెంటుకలైనా..మా ఇంట్లో వారిగా భావిస్తాం. సచ్చినకాడ..పెండ్లిళ్ల కాడ సన్నాయి ఊదుతం. వాళ్లు ఇచ్చే పైసలతో బుక్కెడు ఎక్కువబువ్వ తింటాం.

– బత్తుల రాయమల్లు, నర్సింహులపల్లి

పసిమొగ్గలపై ‘కేజీ’ల భారం...

అక్షరజ్ఞానాన్ని అందుకునే పసిమొగ్గలు కార్పొరేట్ హంగుల పుణ్యామా అని కేజీల కొద్ది భారాన్ని పుస్తకాల బ్యాగు రూపంలో మోస్తున్నారు. ‘అఆ’ లు నేర్చుకోవడానికి పలకాబలపం సరిపోతుందని పాతికేళ్ల నాటి అనుభవజ్ఞులైన వారెవరైనా చెబుతారు. కానీ నేడు క్రాఫ్ట్ బుక్స్అని, రైమ్స్ బుక్స్ అని, కంప్యూటర్ పుస్తకాలని విద్యాలయానికి అప్పుడే అడుగుపెట్టిన పిల్లలపై యాజమాన్యాలు పుస్తకాల భారాన్ని మోపుతున్నాయి. నర్సరీ(ప్రీపేకేజీ), ఎల్‌కేజీ, యూకేజీ పేర్లతో కేజీల చొప్పున పుస్తకాల సంచి తగిలించే విద్యావిధానం కొనసాగుతోంది. ఒకటో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థుల వరకు పుస్తకాల భారం కనిష్ఠంగా మూడు కిలోల నుంచి ముప్పై కిలోలు ఉంటుందన్నా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ఒక్కో భ్యాగులో ముప్పై నోటుబుక్కులు.. ఆరు నుంచి ఎనిమిది పుస్తకాలు, రెట్టింపుస్థాయిలో గైడ్స్, ఇతర పుస్తకాలు కలిసి బస్తేడు అవుతున్నాయి.

‘కార్పొరేట్’లో మరింత అధికం...

ప్రభుత్వ, మధ్యతరగతి విద్యాసంస్థలలో విద్యనభ్యశించే విద్యార్థులతో పోల్చితే కార్పొరేట్ విద్యాలయాల్లో విద్యార్థులపై పుస్తకాల భారం అధికంగా ఉంది. సాధారణ సెలబస్ తోపాటు, ఐఐటీ, ఇంజనీరింగ్ కోర్సులను చేజిక్కించుకునేందుకు అవసరమైన విద్యనందిస్తామని ప్రకటనలకు పోయి విద్యార్థులకు అవసరం లేకున్నా.. పలు పుస్తకాలు అంటగడుతున్నట్లు విమర్శలు అధికంగా ఉన్నాయి.

విద్యాశాఖ అదేశాలేమంటే..

పాఠశాల విద్యార్థులకు బడిబ్యాగుల భారాన్ని తగ్గించే క్రమంలో ప్రభుత్వ ఉత్తర్వు నంబర్ 22, గతేడాది జూలై 18న జారీ చేసింది. కొన్ని జిల్లాలో చేసిన సర్వే ఆధారంగా ప్రీప్రైమరీ విద్యార్థుల బ్యాగు భారం 6 నుంచి 12 కేజీలుందని, అ తర్వాత తరగతి విద్యార్థుల బ్యాగులు 12 నుంచి 20 కిలోల భారం ఉన్నట్లు తేలింది. సెకండరీ స్థాయి విద్యార్థుల బ్యాగుభారం 30వరకు ఉందని తేలడంతో ఈ విధానం విద్యార్థుల ఆరోగ్యానికి గొడ్డలిపెట్టని అధికారులు గుర్తించి దానిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు తెలిపారు. దీన్ని నియంత్రించేందుకు జీవోనం. 17 విడుదల చేసింది.

తల్లిదండ్రులపై భారమే...

తమ పిల్లలకు పుస్తకాలు కొనడం నుంచి పాఠశాలకు తీసుకెళ్లడం వరకు తల్లి దండ్రులపై భారం పడుతోంది. గోనె సంచంత పుస్తకాలను తమ పిల్లలు మోయలేరని తల్లిదండ్రులే భుజానికి వేసుకుని బడిలో దింపుతున్నారు. బ్యాగు అధిక బరువు ఉందని.. తాను మోయలేనని చెప్పినా వాటి తగ్గించేందుకు ప్రయత్నాలు చేయాల్సిన తల్లిందండ్రులు ఆ పైపుగా అడుగులు వేయకపోవడం బాధాకరం. బ్యాగు బార్డెన్ తగ్గించడానికి ఉన్న నిబంధనలు అమలు చేయాలని విద్యాలయాల యాజమాన్యాలను కోరడం లేదు.



సిరిసిల్లఎడ్యుకేషన్: చదువు చారెడు.. బలపాలు దోశడు.. అన్నట్లు తయారైంది నేటిపాఠశాల విద్యా విధానం. ఆడుతూ.. పాడుతూ పలకా, బలపం పట్టి బడికి వెళ్లాల్సిన చిన్నారులు.. వీపులపై కనీసంగా మూడు నుంచి పదికిలోల పుస్తకాల సంచుల భారాన్ని మోస్తున్నారు. అక్షరజ్ఞానం దేవుడెరుగు.. అనతికాలంలో కాళ్ల, కీళ్ల నొప్పులతో ఆస్పత్రి పాలవుతున్నారు. బ్యాగ్‌బరువును తప్పించడానికి 2017- 18 విద్యాసంవత్సరం ఆరంభంలో తెలంగాణ ప్రభుత్వం పలు నిబంధనలు విధించింది. వాటిని విధిగా అమలు చేయాలని విద్యాధికారులను ఆదేశించింది. విద్యాసంవత్సరం ముగిసే సమయం దగ్గర పడుతున్నా.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదేశాలు అమలుకు నోచుకోవడం లేదు.

చర్యలు శూన్యం...

పాఠశాల స్థాయిలో బోధన చేయాల్సిన సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ విద్యాసంవత్సర ఆరంభంలో వెనకడుగు వేసింది. నర్సరీ నుంచి 5వ తరగతి వరకు పుస్తకాలు అందిస్తామని విద్యా శాఖ మంత్రి, అధికారులు ప్రకటించినా విద్యాసంవత్సర ప్రారం భంలో మాట మార్చారు. దీంతో ఎవరికి ఇష్టమచ్చిన పుస్తకాలను వాళ్లు వాడుతుండడంతో బ్యాగుబరువు పెరిగిపోతోంది. దీనిని పర్యవేక్షణ చేయాలని మళ్లీ ఆదేశాలు వచ్చినా క్షేత్రస్థాయిలో అమలు శూన్యంగా మారిపోయింది.

తరగతులు	పుస్తకాల బ్యాగు భారం
1 నుంచి 2	1.5 కేజీలు
3 నుంచి 5	2 నుంచి 3 కేజీలు
6 నుంచి 7	4 కేజీలు
8 నుంచి 9	4.5 కేజీలు
తరగతి 10	5 కేజీలు

బ్యాగు భారం తగ్గేదెన్నడో..?

- అమలుకు నోచుకోని ఆదేశాలు • రోగాల బారిన పడుతున్న విద్యార్థులు • పది కిలోల బ్యాగులు మోస్తున్న బాలలు
- చోద్యం చూస్తున్న అధికారులు.. • కాగితాలకే పరిమితమైన ‘నో బ్యాగ్ బర్డెన్’ • పర్యవేక్షణ లేదు.. పట్టింపు లేదు
- మూడు నెలల్లో ముగియనున్న విద్యా సంవత్సరం



అధిక భారంతో అనారోగ్యమే..



పాఠశాల విద్యార్థులకు అధిక భారం ఉన్న బ్యాగులు వేయడం వల్ల వెన్నుపాము, కీళ్ల నొప్పులు వస్తాయి. చిన్న వయస్సులో చేసే ప్రతీది పెద్దయ్యాక వాటి ప్రభావం ఉంటుందని గమనించాలి. ప్రభుత్వ ఆదేశాల్లో బ్యాగు భారం మంచిగా నిర్ణయించారు. దానిని అమలు చేస్తే మంచిది. ప్రస్తుతం ఉన్న పిల్లల బ్యాగులు భారం ఎక్కువగా ఉంది.

– మురళీధర్‌రావు, పిల్లల వైద్యనిపుణుడు, రాజన్న సిరిసిల్ల

నిబంధనలు అమలు చేయాలని చెప్పాం..



బ్యాగుభారాన్ని తగ్గించడానికి ఉన్న ఆదేశాలను పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల అధికారులు తెలిపాం. దీనిపై ఇప్పటికే విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం చేసి నిబంధలు తెలిపాం. కొన్ని విద్యాలయాలు వీటిని పాటిస్తున్నాయి. బ్యాగులను పాఠశాలలో ఉంచేందుకు స్థలాన్ని కేటాయించాలని చెప్పాం. మళ్లీ చర్యలకు వెళ్తాం.

– రాధాకిషన్, డీఈవో, రాజన్న సిరిసిల్ల